ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 03-09- 2026 | సంపుటి: 17, సంచిక: 152, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

గ్లోబల్ సమ్మిట్- రక్షణ ఎక్స్ పోలో

భాగస్వాములు కండి

దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూ కేటాయింపు

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు ఆహ్వానం

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026ను ప్రారంభించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. రక్షణ ఎక్స్‌పో లో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు రక్షణ శాఖ మంత్రి హాజరై మార్గనిర్దేశం చేస్తే,

తరువాయి 2వ పేజీలో...

సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు

అవాస్తవం

భూగర్భ గనులను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదీ లేదు

సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ

సింగరేణి భవన్, సెప్టెంబర్ 2 (ప్రజాకలం) :

సింగరేణి భూగర్భ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటీకరించేందుకు ప్రస్తుతం సంస్థ వద్ద ఎటువంటి ప్రతిపాదన పరిశీలనలో లేదని పేర్కొంది. బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా, మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి ప్రస్తుతం 21 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఇంధన భద్రతకు,

తరువాయి 2వ పేజీలో...

కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు

పూర్తి చేయాలి

కుట్టు మిషన్ల కొరకు ఇప్పటి వరకు 1,80,170 దరఖాస్తులు

- సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- బీసీ కుల సంఘాల కార్పొరేషన్ల చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి
- మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సొంత భావనల స్థలాల ఐడెంటిఫై కోసం ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ
- కళ్యాణ లక్ష్మి పథకం పై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో దరఖాస్తులు పెండింగ్ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలి
- బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజాకలం) :

మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కుట్టు మిషన్ల పథకం దరఖాస్తులు, ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కుట్టు మిషన్ల కోసం ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి 1,80,170 దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

కుట్టు మిషన్ల ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన షెడ్యూల్, టెండర్ల తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. సెప్టెంబర్ 7వ తేదీలోపు ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15 తర్వాత ప్రీ-బిడ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన నియోజకవర్గాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...



ప్రజా కలం ప్రత్యేకం..

పర్వతగిరి గ్రామపంచాయతీలో కార్యదర్శి

అక్రమాల పుట్ట!

ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న అనుమానాస్పద ధ్రువీకరణ పత్రాలు

ఒకరు ఇద్దరు కాదు.. పదుల సంఖ్యలో బాధితులు ఉన్నారంటున్న గ్రామస్థులు

కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 02, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామపంచాయతీలో కార్యదర్శి వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ అనుమతులు, ఇంటి నంబర్లు, హద్దుల నిర్ణయం, ఇంటి పన్ను క్లియరెన్స్ తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారనే ఆరోపణలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. దీంతో గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణపై గ్రామస్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్లకు ఇతర ఇళ్ల నంబర్లను ఉపయోగించి హద్దులు నిర్ణయించడం, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వంటి వ్యవహారాలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఇప్పటికే ఫిర్యాదులు, వివరణలు కోరుతున్న పరిస్థితుల్లోనే మరో కీలకమైన పత్రాల వ్యవహారం బయటపడింది. 2024లో ఒకరి పేరు.. 2025లో మరొకరి పేరు వెలుగులోకి వచ్చిన పత్రాల ప్రకారం.. 2024లో వేరే వ్యక్తి పేరుపై రిజిస్ట్రేషన్ జరిగిన ఇంటి నంబర్‌కు సంబంధించి, 2025లో గతంలో ఉన్న వ్యక్తి పేరుతో ఇంటి పన్ను క్లియరెన్స్ ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ రికార్డుల్లో ఒకరి పేరు ఉండగా, అనంతరం అదే ఇంటి నంబర్‌కు సంబంధించి గత యజమాని పేరుతో పన్ను క్లియరెన్స్ ఎలా జారీ అయింది? ఈ ప్రక్రియలో సంబంధిత రికార్డులను ఎవరు పరిశీలించారు? ఏ ఆధారాలపై ధ్రువీకరణ పత్రం జారీ చేశారు?

తరువాయి 2వ పేజీలో...

మైనారిటీ మహిళల

స్వయం ఉపాధికి చేయూత

278 మందికి రూ.50 వేల ఆర్థిక సాయం

13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు జనరేటర్లు, టూల్ కిట్ల పంపిణీ

రంగారెడ్డి జిల్లాలో మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేసిన మంత్రి మహ్మద్ అజహరుద్దీన్

రంగారెడ్డి, సెప్టెంబర్ 2 (ప్రజాకలం) :

మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహ్మద్ అజహరుద్దీన్ గారు అన్నారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ లిమొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్‌లితో కలిసి మైనారిటీ లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి ప్రోత్సాహకాలను మంత్రి పంపిణీ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన
- రైతులు మహిళలు యువత విద్యార్థులు వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ
- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
3

కలం కౌంటర్



సీఎం రేవంత్‌పైనే

చర్యలు తీసుకోవాలి!

పదేళ్లు తనే సీఎం అని ఎలా మాట్లాడుతారు?

బహిరంగ సభల్లో అభ్యర్థులను ప్రకటించడమేంటి?

నా కుమార్తె వ్యాఖ్యలకు నేను బాధ్యురాలినా? : మంత్రి కొండా సురేఖ

కాంగ్రెస్‌లో బీసీలకు ఒక న్యాయం.. రెడ్డిలకు ఒక న్యాయమా?

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజాకలం) :

తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్రయత్నం జరిగితే ఊరుకునేది లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. ముందుగా పార్టీ క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడు తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైనే చర్యలు తీసుకోవాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. 'పదేళ్లు నేనే ముఖ్యమంత్రినని రేవంత్‌రెడ్డి ఎలా మాట్లాడు తారు' అని సురేఖ ప్రశ్నించారు. తన కూతురు మాట్లాడిన దానికి తనను ఎలా బాధ్యురాలిని చేస్తారని అన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గేను మంత్రి సురేఖ కలిశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు.. చిట్‌చాట్ చేశారు. తనపై చర్యలు తీసుకోవాలని చూడటం ఏ రకమైన న్యాయమని ఆమె ప్రశ్నించారు. ఓవైపు మహిళలు స్వతంత్రంగా ఎదగాలని, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్వయంగా చెబుతున్నారని ఆమె గుర్తుచేశారు. తన కూతురిని కొన్ని పరిణామాలు రెచ్చగొట్టినందుకే విమర్శలు చేయాల్సి వచ్చిందని, కుటుంబ సభ్యుడి అభిప్రాయాలకు మంత్రిని బాధ్యురాలిగా చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయవద్దని కాంగ్రెస్ పెద్దలను కలిసి కోరినట్లు చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తన వివరణ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర పెద్దలకు రాతపూర్వకంగా తెలియజేశానని తెలిపారు. తన వ్యవహారంపై పార్టీలో చర్చించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియదని అన్నారు.

ఎవరిని అడిగి టికెట్లు ప్రకటిస్తున్నారు..

పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసహ నం వ్యక్తం చేసిన సురేఖ, తాను బీసీ వర్గానికి చెం దిన సీనియర్ మహిళా నాయకురాలినైనందునే,

తరువాయి 2వ పేజీలో...

వెయ్యి రోజుల చీటింగ్

ఆరు గ్యారెంటీలతో మోసం : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఒక్క హామీకి పూర్తి న్యాయంచేయని రేవంత్ సర్కార్

ఎన్ని హామీలు పూర్తి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజాకలం) :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయ్యాయని.. ప్రతి విషయంలోనూ 420 ప్రభుత్వం చీటింగ్ చేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ వెయ్యి రోజుల్లో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమిటని ప్రశ్నించుకుంటే.. రేవంత్ ప్రభుత్వం ఆడుతున్న అబద్ధాలు, అనవసర ఆర్భాటాలు, ఆరు గ్యారంటీలు 420 సబ్ గ్యారంటీల అమలులో మోసం, రోజుకో కొత్త సాకు వెతుక్కోవడం మాత్రమే కనిపించిందని తెలిపారు. ఎన్నికల ముందు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ తెలంగాణకు వచ్చి హామీల వర్షం కురిపించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానంగా మారిందన్నారు. ఈ వెయ్యి రోజుల్లో ఎన్ని హామీలు పూర్తి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ఒకే రకమైన ఆలోచనతో 12 ఏళ్లుగా

తరువాయి 2వ పేజీలో...

గ్లోబల్ సమ్మిట్- రక్షణ ఎక్స్ పో లో భాగస్వాములు కండి

మొదటి పేజీ తరువాయి...

వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు.

రక్షణ ఎక్స్ పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్ పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూ సేకరణ చేపట్టిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలియజేశారు. రక్షణ శాఖ కోరినట్లు మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించే ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (డీఆర్‌డీఎల్) ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం.అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు.

మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి చేయూత

మొదటి పేజీ తరువాయి...

'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున మంత్రి చెక్కులను అందజేశారు. ఈ ఆర్థిక సాయం మహిళలు, వారి కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా 'మైనారిటీ కమ్యూనిటీకి తుర్క కాశా పునరావాసం' పథకం కింద 13 మంది తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీ సభ్యులకు ఒక్కొక్కటి రూ.60,000 విలువైన జనరేటర్, టూల్ కిట్లను మంత్రి పంపిణీ చేశారు. వీటి ద్వారా వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, విస్తృతమైన, వైవిధ్యభరితమైన పారిశ్రామిక ప్రాంతాలు ఉండటం వల్ల రంగారెడ్డి జిల్లా దేశంలోని అత్యంత సంపన్న జిల్లాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలు తమ పనిలో ఎంతో సమర్థులని, వారికి బలమైన వృత్తిపరమైన విలువలు ఉంటాయని అన్నారు. మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్లు, జనరేటర్లు, టూల్ కిట్లు, ఇతర సంక్షేమ పథకాలను మహిళలు పూర్తిస్థాయిలో వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, మైనారిటీల సంక్షేమంపై ఆయనకు ఎంతో ఆందోళన, చిత్తశుద్ధి ఉందని మంత్రి తెలిపారు. మదీనా బస్సు అగ్నిప్రమాద ఘటన జరిగిన వెంటనే బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి నిమిషాల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవడం మైనారిటీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా హజ్ ఏర్పాట్లకు సంబంధించిన పనుల కోసం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రూ.7 కోట్లు మంజూరు చేయడం, మైనారిటీ కమ్యూనిటీ అవసరాలు, సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత జ్ఞాపకాన్ని పంచుకున్న మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, కుట్టు మిషన్లతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు. తాను చిన్నతనంలో ఉన్నప్పుడు తన తల్లి తనకు దుస్తులు కుట్టి ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఉపయోగించే కుట్టు మిషన్లు నిర్వహించడం అంత సులభంగా ఉండేది కాదని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న మిషన్లు మరింత సులభంగా పనిచేయడంతో పాటు అనేక ఆధునిక సదుపాయాలను కలిగి ఉన్నాయని చెప్పారు. తన క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ మంత్రి సరదాగా స్పందించారు. "నేను టెస్ట్ ప్లేయర్‌ను. నిధుల కోసం నాయకులు కోరిన డిమాండ్ల విషయంలో కూడా నేను సెంచరీ కొడతానని హామీ ఇస్తున్నాను" అని అన్నారు. మహిళలు, యువత స్వయం ఆధారితంగా ఎదిగేలా వారికి అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పించాలని మంత్రి అన్నారు. "చేపలు పట్టడం నేర్పించాలి. అలా చేస్తే వారు తమకు తాము ఆహారం సమకూర్చుకోవడంతో పాటు ఇతరులకు కూడా అండగా నిలవగలరు" అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువతకు మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

తన క్రికెట్ కెరీర్‌లోనూ, మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడంలోనూ ప్రజల మద్దతు ఎంతో కీలకమైందని అన్నారు. "నేను పదవిలో ఉన్నంతకాలం మీ కోసం పనిచేస్తాను" అని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. యువత గురించి మంత్రి మాట్లాడుతూ, ముఖ్యంగా పాతబస్తీలోని యువతకు కమ్యూనిటీ నాయకులు, పెద్దలు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఇతర ఉత్పాదక కార్యక్రమాల ద్వారా యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. TGMFC చైర్మన్ శ్రీ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, మైనారిటీ కమ్యూనిటీ సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి, మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ ఉ ఎమ్మెల్సీ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ శ్రీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, IAS, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, TGMFC అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భూగర్భ గనుల ప్రైవేటీకరణ వార్తలు అవాస్తవం

మొదటి పేజీ తరువాయి...

పారిశ్రామిక అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నట్లు వెల్లడించింది.

నష్టాల్లో ఉన్నా భూగర్భ గనుల కొనసాగింపు

సింగరేణిలోని భూగర్భ గనులు ఆర్థికంగా నష్టాల్లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకుని నష్టాలను సాధ్యమైనంత మేర తగ్గిస్తూ వాటిని కొనసాగిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. భూగర్భ గనులను మూసివేయడం లేదా ప్రైవేటుపరం చేయడం కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, నిర్వహణ వ్యయాలను తగ్గించడం ద్వారా సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది.

శాంతిఖని గనిపై ఈఓఐ కేవలం పైలట్ అధ్యయనం కోసమే

భారీ నష్టాల్లో కొనసాగుతున్న శాంతిఖని భూగర్భ గనిలో ఉత్పత్తి కార్యకలాపాలను ఎండీఓ (మైన్ డెవలపర్ అండ్ ఆపరేటర్) విధానంలో నిర్వహించడం ద్వారా ఉత్పత్తి వ్యయాలను తగ్గించగలమా, నష్టాలను నివారించగలమా అనే అంశాన్ని అధ్యయనం చేసేందుకు మాత్రమే పైలట్ ప్రాజెక్టుగా ఒక ప్రతిపాదనను రూపొందించినట్లు యాజమాన్యం వివరించింది.

ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 2వ తేదీన ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ప్రకటన జారీ చేసి, ఆసక్తిగల సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించడం జరిగింది. తొలుత జనవరి 15వ తేదీ వరకు గడువు ఇవ్వగా ఏ సంస్థ కూడా ఆసక్తి వ్యక్తం చేయలేదు. అనంతరం గడువును జనవరి 22వ తేదీ వరకు పొడిగించగా ఒక సంస్థ మాత్రమే ముందుకొచ్చింది. అయితే తదుపరి దశలో ఆ సంస్థ కూడా ఈ ప్రక్రియలో కొనసాగేందుకు సంసిద్ధత వ్యక్తం చేయలేదు. ఈ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోవడంతో దానిని విరమించుకున్నట్లు సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. శాంతిఖని గనికి సంబంధించి జారీ చేసిన ఈఓఐని ఆధారంగా చేసుకుని సింగరేణి భూగర్భ గనులను ప్రైవేటుపరం చేస్తోందని ప్రచారం చేయడం వాస్తవ విరుద్ధమని యాజమాన్యం పేర్కొంది. శాంతిఖని గనికి సంబంధించిన ఈఓఐ ప్రక్రియను కూడా ఇప్పటికే విరమించుకున్నామని తెలిపింది. భూగర్భ గనులను మరింత సమర్థ వంతంగా నిర్వహించడం, నష్టాలను తగ్గించడం, సాధ్యమైనన్ని గనులను లాభదాయకంగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉపాధి కల్పించడమే సింగరేణి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని పేర్కొంది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఇటువంటి వార్తలను ప్రచురించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

వెయ్యి రోజుల చీటింగ్

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ ప్రజలను మోసంచేస్తూనే ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై కిషన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ రోడ్డెక్కడం అత్యంత బాధా కర మైన విషయమని, సర్కారు తమను చీటింగ్ చేసింది కాబట్టే.. వాళ్లు నిరసన తెలపాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. ఏకంగా 6 డీఏలను పెండింగ్‌లో పెట్టి.. వారిని నిట్టనిలువునా మోసం చేస్తోందని, పూర్తి స్థాయిలో.. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయకపోగా.. ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధిస్తోందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనెఫిట్స్ విషయంలోనూ.. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉందని, ఉద్యోగులను చీటింగ్ చేసిన సర్కారుగా చరిత్రలో కాంగ్రెస్ నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.

మహిళలు, వృద్ధులకు చీటింగ్..

ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, వెయ్యి రోజులు పూర్తయినా ఆ హామీ ఏమైం దో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ఒక్కో మహిళకు రూ. 80 వేలకు పైగా బాకీ పడిన చీటింగ్ సర్కార్‌గా చరిత్రలో నిలిచిపోతుంద ని, కాలేజీకి వెళ్లే ఆడబిడ్డలకు ఎలక్ట్రిక్ స్కూ టీలు ఇస్తామని మోసంచేశారన్నారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4 వే లు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారని తెలిపారు. యువతకు ఏడాదికి 2 లక్షల ఉ ద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రూ.4వేలు నిరుద్యోగ భృతి అంటూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఊదరగొట్టి.. వెయ్యి రోజుల్లో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారు? నిరుద్యోగ భృతి ఎంతమందికి ఇచ్చారు? ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

రైతులు, విద్యార్థులకు చీటింగ్!

పేద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోవడం చీటింగ్ కాదా?, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ కట్టిస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు. దీనికితోడు.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.14వేల కోట్లకు పేరుకుపోయినా.. పట్టించుకోకుండా సర్కార్ చీటింగ్ చేస్తున్నదని విమర్శించారు. రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి, కిస్తీలు ఎగ్గొట్టి, గుర్తొచ్చినప్పుడల్లా కొంత డబ్బు విడుదల చేసి రైతులకు ఏదో గొప్ప ఉపకారం చేసినట్లు ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 పంటలకు బోనస్ ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత వరికే అన్నారని, ఇప్పు డు సన్నబియ్యానికే అని చెప్పినా.. అది కూ డా ఇవ్వకుండా నిట్టనిలువునా రైతులను ముంచేశారన్నారు. భూమి ఉన్న రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి ఒక ఎకరానికి రూ.15వేలు ఇస్తామని, రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పారని, దీనికి సంబంధించిన పెండింగ్ బకాయిలే దాదా పు రూ. 57వేల కోట్లున్నాయని, వీటిని ఇవ్వకుండా రైతులను చీటింగ్ చేస్తున్నారన్నారు.

భూముల విషయంలోనూ చీటింగ్!

ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చి భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి...ఆ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులను తమ భూములపైనే హక్కులేకుండా చేశారన్నారు. కొత్త సమస్యలు సృష్టించి రైతులను ఇబ్బంది పెట్టడం.. చీటింగ్ కాదా? అని ప్రశ్నించారు. వెయ్యి రోజుల్లో ఎంతమంది అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారు? ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు? తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. అమరవీరులను చీటింగ్ చేయడం నిజం కాదా? అని నిలదీశారు. బీసీ సంక్షేమం కోసం మూడేళ్లకు సంబంధించిన రూ.60 వేల కోట్లు ఏమయ్యాయి? ఇప్పటివరకు కనీసం రూ.10 వేల కోట్లు కూడా కేటాయించలేదన్నారు. ఇది బీసీలను చీటింగ్ చేయడం కాదా? అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీసీ యువతకు వ్యాపారం చేసుకునేందుకు, ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. తెలంగాణలో కుల గణన పేరుతో నానా హంగామా చేసి.. ముస్లింలను వర్గాలను బీసీల్లో చేర్చి.. బీసీలను నిట్ట నిలువునా మోసం చేశారని విమర్శించారు.

కుట్టు మిషన్ల పథకం ప్రొక్యూర్‌మెంట్ సెప్టెంబర్ 7లోపు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యేలోపు అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కుట్టు మిషన్ల పథకం అమలుపై సమీక్షిస్తామని మంత్రి తెలిపారు.

బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు మౌలిక సదుపాయాలు

ఇటీవల వివిధ బీసీ కుల సంఘాల కార్పొరేషన్లకు ఎన్నికైన చైర్మన్లకు కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని మంత్రి ఆదేశించారు.

బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, వాటి పురోగతి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.

బీసీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలోని 327 మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై మంత్రి సమీక్షించారు.

327 గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం 22 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్న నేపథ్యంలో మిగిలిన పాఠశాలలకు అవసరమైన భవనాలు, స్థలాలపై సమగ్ర నివేదికను ఈ నెల 15వ తేదీలోపు అందించాలని ఆర్‌సీవోలను ఆదేశించారు.

కొన్ని ప్రాంతాల్లో బీసీ గురుకులాలకు స్థలాలు అందుబాటులో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్థలాలు లేని పరిస్థితిపై నియోజకవర్గాల వారీగా నివేదిక రూపొందించాలని సూచించారు. అవసరమైన చోట్ల జిల్లా కలెక్టర్ ద్వారా స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖకు చెందిన నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఒక నియోజకవర్గంలో మంజూరైన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ఇతర నియోజకవర్గాల్లో కొనసాగుతున్న వాటిని గుర్తించి, మంజూరైన నియోజకవర్గంలోనే పాఠశాల నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించి షిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో భవనాల అద్దెలు, ఇతర పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ, ఎంజేపీ సెక్రెటరీ, ఫైనాన్స్ సెక్రెటరీలతో సమావేశమై సమస్యలను క్లియర్ చేసుకోవాలని సూచించారు.

గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు యూనిఫాంలు, షూస్, ఇతర మౌలిక సదుపాయాలు ఎంతవరకు పూర్తయ్యాయో, తక్కువ శాతం మాత్రమే పూర్తయిన పాఠశాలలు ఏవో గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై సమీక్ష

ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్పెషల్ కేసులకు సంబంధించి గతంలో మంజూరైన స్కాలర్‌షిప్‌లు, వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో 2023-26 మధ్య వచ్చిన దరఖాస్తులు, క్లియర్ చేసిన చెక్కులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బీసీ స్టడీ సర్కిల్‌ను ఆధునికీకరించాలి

మారుతున్న కాలానికి అనుగుణంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేసి, గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలు, నైపుణ్య శిక్షణలకు సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల పంపిణీపై ఆరా

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఎంతమందికి అందించారో మంత్రి సమీక్షించారు.

రాష్ట్రంలో సుమారు 50 వేల మంది గీత కార్మికులు ఉండగా, 40 వేల మంది శిక్షణ పూర్తి చేసుకున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఎంతమందికి రక్షణ కిట్లు అందించారో వివరాలు సేకరించి, మిగిలిన వారికి కూడా త్వరగా అందించాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి గ్రామంలో కనీసం 10 రక్షణ కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నీరా కేఫ్, నందనం రీటెండర్లపై ఆదేశాలు

నీరా కేఫ్‌కు సెప్టెంబర్ 7వ తేదీలోపు రీటెండర్ నిర్వహించాలని, నందనం ప్రాజెక్టుకు సెప్టెంబర్ 15వ తేదీలోపు రీటెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రతి నియోజకవర్గంలో మోడర్న్ దోబీఘాట్

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక మోడర్న్ దోబీఘాట్ ఏర్పాటు చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

మొదటి దశలో ప్రామాణికంగా హుస్నాబాద్, హుజురాబాద్, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో మోడర్న్ దోబీఘాట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రతి పథకం, కార్యక్రమం లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బాలమాయాదేవి, ఎంజేపీ సెక్రెటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌పైనే చర్యలు తీసుకోవాలి!

మొదటి పేజీ తరువాయి...

కావాలని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. కాం గ్రెస్ పార్టీలో బీసీలకు ఓ న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయమా? అని నిలదీశారు. బీసీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణమని మండిపడ్డారు. తాను పద్మశాలి, తన భర్త మురళిది మున్నూరు కాపు సామాజికవర్గమని మంత్రి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎవరిని అడిగి, ఏ హక్కుతో బహిరంగ సభల్లో ఎన్నికల టికెట్లను ప్రకటిస్తున్నారని మంత్రి సురేఖ ప్రశ్నించారు. రాబోయే ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇవ్వా లనేది ఆయనే స్వయంగా ఎలా నిర్ణయిస్తారని అన్నారు. పదేళ్ల పాటు తానే సీఎం అని రేవంత్ రెడ్డి బహిరంగంగా చెప్పుకోవడం క్రమశిక్షణా చర్యల కిందకు రాదా..? అని మండిపడ్డారు.

మంత్రులపై చర్యలేవి..?

పార్టీ, ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలపై కొండా సురేఖ కుండబద్దలు కొట్టారు. తనపై చర్యలు తీసుకునే ముందు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్న మరికొందరిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. పలువురు మంత్రులు, నేతలపై పెద్దఎత్తున అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. వాటన్నింటికీ సమాధా నం ఎవరు చెబుతారు..? ఎప్పుడు చర్యలు తీసుకుంటారని మంత్రి ప్రశ్నించారు. కేబినెట్‌లోని ప లువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అ సంతృప్తితో ఉన్నారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలను, త న అభిప్రాయాలను కాంగ్రెస్ అధిష్ఠానానికి రాతపూర్వకంగా తెలియజేసినట్లుగా సురేఖ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని ఎవరూ కోరలేదని తెలిపారు. ఒకవేళ తనను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసే ఆలోచన చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బ ర్తరఫ్ లాంటి తీవ్ర చర్యలు తీసుకుంటే ఏం జరుగుతుందో తాను ఇప్పుడే చెప్పలేను కానీ..అలాంటి పరిణామాలను తెలంగాణ సమాజం సహిస్తుందని తాను ఎంతమాత్రం అనుకోవడం లేదని కొండా సురేఖ స్పష్టం చేశారు.

పదవిలో కొనసాగించాలని కోరా..

కాంగ్రెస్ హైకమాండ్‌కు తాను చెప్పాల్సినదంతా చెప్పానని మంత్రి కొండా సురేఖ వివరిం చారు. పార్టీ పెద్దలు ఆలోచిస్తామని చెప్పారన్నా రు. తన బిడ్డ స్వతంత్రంగా ఉందని వివరించారు. పెళ్లి చేసుకుని ఆ ఇంటి కోడలిగా మాట్లాడిందని అనుకుంటున్నానన్నారు. ఆమె జీవితం ఆమె ఇష్టమని సురేఖ పేర్కొన్నారు. తనతో పాటు తన భర్త రాజకీయ జీవితం మా ఇష

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై

బీఆర్ఎస్ నిరసన

రైతులు మహిళలు యువత విద్యార్థులు వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు దగా పడ్డారని కాంగ్రెస్ నేతలు మాత్రమే బాగుపడ్డారని టిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థ కాంగ్రెస్‌కు ఓటు వేయడం వల్లే రాష్ట్రం అధోగతి పాలైందని ఆరోపించారు. 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి పథకం నీరుగారిపోయిందని మహాలక్ష్మి మాత్రం కాంగ్రెస్ నేతల ఇళ్లకే వెళ్తోందని ఎద్దేవా చేశారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని ఆయన ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. షాపుల్లో యూరియా అందుబాటులో లేకపోయినా యాప్‌లో మాత్రం యూరియా నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా రూ.15 వేలు మహిళలకు రూ.2,500 వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలనే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తోందని ఆరోపించిన ఆయన నిరుద్యోగ భృతి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా యువత విద్యార్థులను మోసం చేశారని విమర్శించారు. వ్యవసాయ కూలీలు కౌలు రైతులు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు

రైతు సమస్యలను పట్టించుకోవడం లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నిండా మంచిదని రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు విద్యుత్తు కోతల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు షాపుల్లో యూరియా అందుబాటులో లేకున్నా యాప్ లో యూరియా లభ్యతను చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు సంవత్సరానికి రూపాయలు 15000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు 6 పర్యాలు రైతు భరోసా ఇవ్వాల్సి ఉండగా పూర్తిస్థాయిలో ఇవ్వలేదని మూడుసార్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు వ్యవసాయ కూలీలు కౌలు రైతులు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం విస్మరించింది అన్నారు.

యువత విద్యార్థులకు అన్యాయం

కెసిఆర్ హయాంలో మంజూరై చేపట్టిన ఉద్యోగ నియమాకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తుందని మర్రి జనార్దన్ రెడ్డి ఆరోపించారు నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడంతో పాటు ఫీజ్ రియంబర్స్మెంట్ విషయంలోనూ యువత విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు వికలాంగులకు 6 వేల పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు రైతులు మహిళలు యువత విద్యార్థులు వికలాంగులు సహా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు సాగు తాగునీరు నిరంతర విద్యుత్తు రైతుబంధు ఎరువుల లభ్యత వంటి పలు అంశాలలో కెసిఆర్ ప్రభుత్వం అండగా నిలిచింది అన్నారుప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు భయపడాల్సిన పరిస్థితిలో నెలకొన్నాయని పేర్కొన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి లో ఆధారాలు ఉంటే నిరూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు

ఏడు రోజు పాటు నిరసనలు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 7 రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులకు పిలుపునిచ్చారు అంతేకాకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి రైతులు మహిళలు వికలాంగులు యువత కార్మికుల కువిద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి న్యాయం చేయాలని కోరారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి నిరసనలు ముగించారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

– ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ఏబీవీపీ ఆందోళన
– విద్యార్థులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పెండింగ్‌లో ఉన్న నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర పిలుపు మేరకు నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట సుమారు 800 మంది విద్యార్థులతో ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచికుళ్ళ దామోదర్ రెడ్డి విద్యార్థుల వద్దకు వచ్చిన ఎమ్మెల్సీ విద్యార్థుల వద్దకు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ మొక్తల శంతన్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఆలస్యం కావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు బకాయిల పేరుతో కొన్ని కళాశాలల్లో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, దీనివల్ల పరీక్షలు రాయడం, సర్టిఫికెట్లు పొందడం, తదుపరి విద్య కొనసాగించడం వంటి అంశాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు అదేవిధంగా సంక్షేమ హాస్టల్ నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో సరైన భవనాలు మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని హాస్టల్లో నెల కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు తెలిపారు పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సమస్యలు అడ్డంకిగా మారకూడదని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వాలే బాధ్యతారహితంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమోని బంగారు బాబు నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ నగర సంయుక్త కార్యదర్శి శివ తిమ్మాజిపేట మండల కన్వీనర్ వెంకటేష్ మల్లేష్ జీవన్ మార్కండేయ జగన్ జ్ఞానేశ్వర్ లోకేష్ కీర్తన కృష్ణవేణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఖానాపూర్‌లో రీ సర్వే పనులు

పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలన – జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

ఖానాపూర్‌లో రిసర్వే పనులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కుష్బూ గుప్తా జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పర్యటించి గ్రామంలో కొనసాగుతున్న రిసర్వే పనులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా గ్రామంలో కొనసాగుతున్న భూముల రిసర్వే పనులను సంబంధించిన పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థులు రిసర్వే ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని కోరారు. రిసర్వే ద్వారా భూముల వివరాలు, హద్దులు స్పష్టంగా నమోదవుతాయని, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలను నివారించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థులు తమ భూములకు సంబంధించిన సరైన వివరాలను అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం ఖానాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. గుడ్లు, ఇతర పౌష్టికాహారం విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ విద్యుత్, లైటింగ్, ఫ్యాన్ల సమస్యలను గుర్తించారు. వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. దీంతో సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని సర్పంచ్, గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయించుకోవాలి

– పాలమూరు ఎం.పి. డి. కె అరుణ – మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించ వద్దు
– తొలి దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స – జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుందని మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె అరుణ అన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాలానగర్ మండలంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి డి.కె అరుణ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో నిమగ్నమై చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స కష్టతరమై ఖర్చులు కూడా పెరుగుతాయని తెలిపారు. తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు. స్క్రీనింగ్‌లో అనుమానిత కేసులను గుర్తించి, వారికి తదుపరి పరీక్షలు, చికిత్స అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాలు, ఉచిత లేదా తక్కువ ఖర్చుతో లభించే వైద్య సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వారం తదితర క్యాన్సర్ల లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, ఆరోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. బాలికలకు హెచ్‌పీవీ టీకాపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇంట్లో తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది' అని పేర్కొన్న ఎంపీ, ప్రతి ఒక్కరూ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, మహిళలు కుటుంబ బాధ్యతలు వల్ల తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు అన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మహిళలందరికీ ఇటువంటి స్క్రీనింగ్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన ఎంపీ డీకే అరుణకు, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఫౌండేషన్‌కు జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి మహిళలు పూర్తి సహకారం అందించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సహకారంతోనే కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. స్క్రీనింగ్ అనంతరం క్యాన్సర్ అనుమానం ఉన్నవారిని అవసరమైన తదుపరి పరీక్షలు, చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయడంతో పాటు, వారి చికిత్స ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రతి కేసును సున్నితంగా పరిగణించి, స్క్రీనింగ్ తర్వాత అవసరమైన తృతీయ స్థాయి చికిత్స అందేలా ఫాలోఅప్ చేయాలని సూచించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన కేసులపై ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి, సంబంధిత మహిళలు ఎక్కడ చికిత్స పొందుతున్నారు, వారికి ఎలాంటి వైద్య సహాయం అవసరమవుతోంది అనే వివరాలను తెలుసుకోవాలని తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థలు, వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లాలో 850 మంది ఆశా కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 14 ఏళ్లలోపు పిల్లలకు హ్యూ వ్యాక్సిన్ అందించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను తొలిదశలోనేగుర్తిస్తే చికిత్స సులభతరమవుతుందని,అవసరమైన పరీక్షలను అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సంక్షేమ పాలన చిరస్మరణీయం

– మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ – పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు పెద్దకొత్తపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 02 ప్రజా కలం (ప్రతినిధి):

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత జననాయకుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్దకొత్తపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా దండు నరసింహ మాట్లాడుతూ"వైఎస్ఆర్ ""అంటేనే పేద ప్రజలకు భరోసా, రైతులకు అండ, విద్యార్థులకు భవిష్యత్, అనారోగ్యంతో బాధపడే వారికి ఆరోగ్య భద్రత" అని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, జలయజ్ఞం వంటి కార్యక్రమాలను చేపట్టి వ్యవసాయ రంగానికి వైఎస్ఆర్ బలమైన పునాది వేశారని ఆయన అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ బీడు భూములను సాగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో జలయజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు.

"పేద కుటుంబాలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు. అత్యవసర సమయంలో ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇవి ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడిన గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అని పేర్కొన్నారు విద్యారంగంలోని వైయస్సార్ విప్లవాత్మక శ్రీకారం చుట్టారని అన్నారు ఏదో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు దూర కాకూడదు అని ఉద్దేశంతో ఫీజు నంబర్స్ మెంట్ వంటి సంక్షేమ పథకాలను రూపొందించారని తెలిపారు ఉన్నత విద్య కోసం విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు రైతులకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయం వైయస్సార్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయం కొల్లాపూర్ ప్రాంతంలో అప్పటి ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు ఇప్పటి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు ఉచిత విద్యుత్ కోసం చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా రైతు సమస్యలపై పోరాడి జైలుకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్యుత్తు పై సంతకం చేయించి పాత్ర పోషించారని అన్నారు రచ్చబండ నుండి రైతు పొలాలకు పేదల గుడిసెల నుండి ప్రభుత్వ కార్యాలయాల వరకు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి స్వయాన వైయస్సార్ ప్రాధాన్యత ఇచ్చారన్నారు ఆయనలో ప్రజా నాయకత్వం పేదల పట్ల ఉన్న మానవత దృక్పథం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు వైయస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా పేదలు రైతులు మహిళలు యువకులు సంక్షేమానికి కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి సత్యం సర్పంచ్ ఆది ధర్మేందర్ కురుమయ్య ఎండి సలీం సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు డైరెక్టర్ కిషన్ నాయక్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు మాజీ ఎంపీటీసీలు డి రవికుమార్ ఉప సర్పంచ్ కే రవీందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జీ మల్లేష్ బద్యనాయక్ బుల్లి ఈశ్వరయ్య వెంకటస్వామి బి సాయిబాబు సుధాకర్ వినోద్ రామకృష్ణ వెంకట్ రెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు

ప్రజా కలం
గురువారం, సెప్టెంబర్ 3, 2026

సోనియా బుక్ వివాదం..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు.. ఒకప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథను బిలాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్ పేరుతో రచించిన విషయం తెలిసిందే. ఈ పుస్తకంలో తన జీవితం.. రాహుల్ గాంధీని వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన పరిణామాలు.. ఇతర అనుభవాలను సోనియాగాంధీ పుస్తకం రూపంలో తీసుకొచ్చారు. ఈ పుస్తకానికి సంబంధించి ఇప్పుడు వివాదం నెలకొంది. సోనియాగాంధీ రాసిన బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ లో వివాహస్పదమైన అంశాలు ఉన్నాయని.. బిజెపి నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకం ఇప్పుడు కాంగ్రెస్, బిజెపీ మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. ఈ పుస్తకానికి భారత్‌లో తాము ప్రచురణకర్తలం కాదని ప్రముఖ పబ్లిషింగ్ హౌస్ పెంగ్విన్ రాండమ్ ఆఫ్ హౌస్ ఇండియా క్లారిటీ ఇచ్చేసింది. ఈ పుస్తకాన్ని నవంబర్ 10న విడుదల చేస్తున్నట్లు అమెరికాకు చెందిన పెంగ్విన్ రాండమ్ హౌస్ అనుబంధ విభాగంల్లోడ్ ఏ నాఫ్ ప్రకటించింది. ఇలా ప్రకటించిన కొద్దిరోజుల తర్వాత దీనికి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. సోనియా ఆత్మకథ ప్రచరణ విషయంలో పిఆర్‌హెచ్ఐ వెనక్కి తగ్గిందన్న ఊహాగానాలు బయల్దేరాయి. అయితే, పుస్తకంలో ఎడిటోరియల్ మార్పులకు రచయిత్రి ఒప్పుకోకపోవటం వల్లే సోనియా ఆత్మకథను ప్రచురించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు వచ్చిన వార్తలు ఏమాత్రం నిజం కాదని ఆ సంస్థ తెలిపింది. పుస్తక ప్రచురణకు తాము ఆసక్తిగానే ఉన్నామంటూనే రచయితలు ఇచ్చే సమాచార వాస్తవ నిర్ధారణ, పుస్తకానికి ఉపయోగపడే సిఫారసులు చేయడం అన్నది ప్రచురణకర్తగా తమ బాధ్యత విధి అని తెలుపుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ పుస్తకాన్ని ఇండియాలో ప్రచురిస్తున్న పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా.. ఆ ప్రక్రియను నిలిపివేసినట్టు తెలుస్తోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బిజెపి నేతల ఒత్తిడి వల్లే పెంగ్విన్ కంపెనీ ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోనియాగాంధీ ఆత్మకథ అంటే బిజెపి నేతలు ఎందుకు బయపడుతున్నారని.. సోనియా గాంధీ తన జీవితంలో జరిగిన సంఘటనలను దేశ ప్రజల ముందు ఉంచడానికి ఒక పుస్తకం రూపంలో తీసుకొని వస్తుంటే.. బిజెపి నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఈ వివాదం కొద్దిరోజులుగా దేశ రాజకీయాలలో కలకలం సృష్టిస్తోంది. ఈ పుస్తకంలో సోనియాగాంధీ తన జీవితానికి సంబంధించిన అనేక విషయాలను ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇటలీలో ఆమె జననం.. ఆ తర్వాత రాహుల్ గాంధీతో ఏర్పడిన పరిచయం.. అది ప్రేమగా మారడం.. ఆయనను వివాహం చేసుకోవడం.. ఇండియాకు రావడం.. రాహుల్ గాంధీ మరణం తర్వాత ఆమె జీవితంలో చోటుచేసుకున్న మార్పులు.. రాజకీయ ప్రయాణం.. ప్రధానమంత్రి పదవి దక్కకుండా పోవడం.. నాడు సుష్మా స్వరాజ్ చేపట్టిన ఆందోళనలు.. సోనియాగాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న తీరు.. కేవలం యూపీఏ చైర్ పర్సన్ గా మాత్రమే మిగిలిన తీరు.. బిజెపి ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు.. కేంద్ర దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులు.. వీటన్నింటిని సోనియాగాంధీ తన ఆత్మ కథ లో ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రధానంగా సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవి దూరంగా వెనక బిజెపి కుట్ర ఉందని ఆ పుస్తకంలో రాసినట్టు విశ్లేషకులు అంటున్నారు. ఈ అంశాలు తమకు వ్యతిరేకంగా ఉంటాయని బిజెపి నేతలు భావిస్తున్నట్టు నేషనల్ మీడియాలో వార్తలు ప్రసారం అవుతున్నాయి. అందుపల్లే బీజేపీ నేతలు పెంగ్విన్ కంపెనీ మీద ఒత్తిడి తీసుకురావడంతో మనదేశంలో ప్రచురణ నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక గహ్లోట్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు.."సోనియాగాంధీ రాసిన ఆత్మకథలు మార్పులు కావాలని పెంగ్విన్ కంపెనీ కోరడమేంటి.. అందువల్లే ప్రచురణ నిలిపివేసిందా.. దీని వెనక బిజెపి నాయకులకు ఉన్నారు. వారు రాజకీయంగా ఒత్తిడి తీసుకొస్తున్నారు.. ఆత్మకథని కూడా తట్టుకోలేని స్థితిలో బిజెపి నాయకులు ఉన్నారని" అశోక్ వ్యాక్యానించారు. మరోవైపు సోనియాగాంధీ ఆత్మ కథను నిలిపివేయడం బిజెపి చవకబారు రాజకీయాలకు అదృష్టమని ఆరోపించారు. మరోవైపు ఈ వివాదంపై పెంగ్విన్ కంపెనీ స్పందించింది. ఒక పుస్తకాన్ని ప్రచురించే క్రమంలో అన్ని అంశాలను పరిశీలిస్తామని.. ఇందులో వివాదాలకు ఆస్కారం లేదని క్లారిటీ ఇచ్చింది. సోనియా ఆత్మకథ పుస్తకం ప్రచరణ విషయంలో మోడీ ప్రభుత్వం ఒత్తిడికి పెంగ్విన్ రాండమ్ హౌస్ ఆఫ్ ఇండియా లొంగిపోయిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది భావవ్యక్తీకరణ స్వేచ్ఛను హత్య చేయడమే అంటూ ఎన్డీఏ పై విమర్శలతో మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ హయాంలో భారత భూభాగాలను చైనా ఆక్రమించడం, ఆర్ఎస్ఎస్ సహా పలు అంశాలపై మార్పులు చేయడానికి సోనియా గాంధీ అంగీకరించకపోవడంతోనే పుస్తక ప్రచురనకు పిఆర్‌హెచ్ఐ వెనుకడుగు వేసిందనేది కాంగ్రెస్ ఆరోపణ. అటు పుస్తకంలోని కంటెంట్ పై బీజేపీ పలు ప్రశ్నలు, అనుమానాలు లేవనెత్తింది. సోనియా గాంధీ రాసిన పుస్తకం ఆత్మకథనా లేక కల్పిత గాధనా అనేది తేలాలని అంటుంది. ఇది రచయిత్రి, ప్రచురణకర్త తేల్చుకోవాల్సిన విషయంగా కమలనాథులు చెబుతున్నారు. ఆత్మకథగా పేర్కొన్న పుస్తకం కల్పిత కథ అయితే, ప్రచురించడానికి ముందు పబ్లిషర్ దానిని తప్పక పరిశీలిస్తారనేది బిజెపి వాదన. ఆత్మకథ పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేయాలని చూస్తుందని ఈ పుస్తకం విడుదల విషయంలో కాంగ్రెస్ నేతలు అల్లుతున్న స్టోరీలు చాలా విడ్డూరంగా ఉన్నాయని బిజెపి కౌంటర్ అటాక్ చేస్తుంది. భారత్‌లో బిలాంగింగ్ పుస్తక పంపెనీదారు ఎవరనే విషయమై ఇప్పటికీ ఇంకా స్పష్టత రాలేదు. అయితే, ఈ బుక్ వెర్షన్ రూ. 2615 ప్రీ ఆర్డర్ కోసం అందుబాటులో ఉన్నట్లు అమెజాన్ ఈ కామర్స్ వెబ్సైట్ చూపిస్తోంది. ఈ వెబ్‌సైట్ ప్రకారం.. సోనియా గాంధీ ఆత్మకథ ఈ బుక్‌ను బ్రిటన్‌కు చెందిన హార్పర్‌కాలిన్స్ అనుబంధ విభాగం విలియం కాలిన్స్ ప్రచురించింది.

ఆళ్లపల్లిలో వైఎస్సార్ వర్ధంతి.. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

– కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ అధ్యక్షతన కార్యక్రమం..
– స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత,నాయకులు హాజరు

ఆళ్లపల్లి,సెప్టెంబర్ 2, (ప్రజాకలం)

ఆళ్లపల్లి మండల కేంద్రంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసం శ్రీకాంత్, వాసం సుస్మిత మాట్లాడుతూ.. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఉచిత విద్యుత్ అందించడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేశారని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం, విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలతో వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ పేదల కష్టాలను అర్థం చేసుకున్న ప్రజానాయకుడిగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నులకతాటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, ఆత్మ కమిటీ బూర్ణ రవి, బొబ్బిలి జీవన్, ముప్పారపు రాము, జనగం సాయి, చీమల శేఖర్, మంద సాయిరాజ్, శ్రీరామ్ సంపత్, పాయం సత్యనారాయణ, ఇర్ప నాగేష్, పాయం సూరయ్య, రెడ్డిమల్ల రాజు, కరకపల్లి సుధాకర్, తులం ముత్తిలింగం, శ్రీను, వల్లాల నాగేశ్వరరావు, వార్డు మెంబర్ బూరుగడ్డ కృష్ణ, మహిళా నాయకురాళ్లు పానుగంటి మంగ, పద్మ, రాంబాయి, చేరుకు మంగా తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధే లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - 12.13 కోట్లతో యూజీడీ పనులకు శంకుస్థాపన

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

పార్టీలకు అతీతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్ లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. నగరంలోని 7వ డివిజన్ ఏనుగొండలో 12.13 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,మహబూబ్‌నగర్ నగర సమగ్ర అభివృద్ధిలో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యూజీడీ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నగరంలో మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, 7వ డివిజన్ కార్పొరేటర్ కుర్వ మంజులతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి

- ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

నిర్మల్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, సమస్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.

కుటుంబ సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్

గ్రీవెన్స్ డేకు వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష

గత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు.

రైతు కూలీల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి: ఏఐకేయంఎస్

ఆళ్లపల్లి,సెప్టెంబర్ 2, (ప్రజాకలం) రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేయంఎస్) నాయకులు పిలుపునిచ్చారు. ఆళ్లపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం కొమరం సత్యనారాయణ అధ్యక్షతన సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఏనుగు చంద్రారెడ్డి (సాగర్) మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు ఆళ్లపల్లి మండలం నుంచి 12 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం మహాసభలను విజయవంతం చేసేందుకు మండల కేంద్రం నుంచి సుమారు 300 మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. వర్షాలు సరిగా కురవక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు రైతు కూలీల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పూనెం రంగయ్య, ఉపాధ్యక్షులు మెస్సు గోపాల్, గొగ్గేల బొజ్జయ్య, కార్యదర్శి నాగబోయిన రాంబాబు, గొగ్గెల గాదాలు, బొమ్మర్ల వీరన్న, పూనెం లక్ష్మణ్, పూనెం బతకయ్య, పూనెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి న్యాయ సేవా సంస్థ అండ

ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నిహారిక

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నిహారిక బుధవారం బిజినపల్లి మండలం లూర్దునగర్‌లోని ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో వృద్ధులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అనే విషయాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ముచ్చటించిన నిహారిక వారిచే పాటలు పాడించి ఉత్సాహపరిచారు. జీవితంలో వృద్ధాప్య దశ చివరి దశ అని, ఈ దశలో ప్రతి ఒక్కరూ ఆహ్లాదకరంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వృద్ధులకు ఏమైనా సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య, గవర్నమెంట్ లాయర్, ఆశ్రమ నిర్వాహకురాలు సిస్టర్ రవికుమారి, వృద్ధులు పాల్గొన్నారు.

కోలూర్ లో డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

తానూర్,సెప్టెంబర్ 02(ప్రజావకలం) మండలంలోని కోలూర్ గ్రామంలో బుధవారం నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ బి.మాధవరావు చేతుల మీదుగా డిజిటల్ కార్డులను అందజేశారు. సంక్షేమ ఫలాలు పేదలందరికీ అందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్డులు అందిస్తోందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దత్తరెడ్డి, జీపీఓ నరేష్, డీలర్ శంకర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ పటేల్, భూమ రెడ్డి, వార్డు సభ్యులు, కారోబారి నర్సారెడ్డి, వీవోఏ ముత్యం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తానూర్ మండలంలో ఘనంగా 'వికాసిత్ గ్రామ పంచాయతీ' మొదటి గ్రామసభలు

తానూర్,సెప్టెంబర్ 02(ప్రజా కలం): మండల పరిధిలోని వడ్గాం, కోలూర్, హంగిర్గ, జవులా (బి), తోండాల తదితర గ్రామాల్లో వికాసిత్ భారత్ గ్యారెంటీ వీబీజీ రాంజీ పథకంలో భాగంగా మొదటి గ్రామసభలను ఘనంగా నిర్వహించారు. వికాసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ)తయారీని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు, జవులా (బి), కోలూర్,పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు..?ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ మాట్లాడుతూ... "గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకం. ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్లడమే వికాసిత్ గ్రామ పంచాయతీ ముఖ్య ఉద్దేశం" అని పేర్కొన్నారు, పథకాల అమలు మరియు గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామస్థులకు ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏపీఓ శివలింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలకు శ్రీకారం

– ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం): నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం నాడు మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి, తమ ప్రతిభను వెలికితీయాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీజూ కుర్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్ శంకర్, పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

తానూర్‌లో కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నిక, వైఎస్ఆర్ జయంతి వేడుకలు

తానూర్, సెప్టెంబర్ 02 (ప్రజా కలం):

మండల కేంద్రమైన తానూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు హెచ్. పుండ్లిక్ ఆధ్వర్యంలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళు లర్పించారు,అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కార్యకర్తలకు ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అంశాలపై నాయకులు సవివరంగా అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 6.66కోట్లతో యూజీడీ పనులకు శంకుస్థాపన

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

మహబూబ్‌నగర్ ప్రజలందరి సహకారంతో నగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ నగరంలోని 44వ డివిజన్ పద్మావతి కాలనీలో 6.66 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలి, 44వ డివిజన్ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి తో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోలూర్ లో ఘనంగా 'వికాసిత్ గ్రామ పంచాయతీ' మొదటి గ్రామసభ

తానూర్, సెప్టెంబర్ 02(ప్రజా కలం):మండలంలోని కోలూర్ గ్రామంలో 'వికాసిత్ భారత్ గ్యారెంటీ' (వీబీజీ) పథకంలో భాగంగా మొదటి గ్రామసభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. 'వికాసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' (వీజీపీపీ) తయారీయే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సరైన ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకమని అన్నారు. గ్రామస్థులందరూ భాగస్వాములై ఊరికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పథకాల అమలు, గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరావు, మాజీ సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శీలాబాయి – సంజు, టీఏలు గంగాధర్, పోశెట్టి, పంచాయతీ కార్యదర్శి దత్తరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పోతన్న, కారోబారి నర్సారెడ్డి, వార్డు సభ్యుడు రషీద్, నాయకుడు అల్తాఫ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన
మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్



నిర్మల్, సెప్టెంబర్ 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్డి(బి) గ్రామస్తుల కుటుంబాలను ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ భోస్లే నారాయణ్ రావు పటేల్ బుధవారం పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్లిన ఆయన, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను నారాయణరావు పటేల్ ఓదార్చారు. తాము అన్ని వేళలా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, సహాయం త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పదవి గ్రామ సర్పంచ్ మడి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బంక బాబు, బషీర్, శంకర్, చంద్, చంద్ర రవి, ఓం ప్రకాష్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్.ఎఫ్.స్ యాప్ పైన రైతులకు అవగాహన కల్పించండి

– బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

పాలేరు సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవచ్చిన ఫ్రేంవర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ పైన పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల అధ్యకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.డీ.ఏ రాజేశ్ కి ఏవో వాణీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి వారితో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎఫ్ ఎఫ్ స్ యాప్ పైన కొంత అవగాహన లోపం వలన రైతులు తమ వ్యవసాయ పంటల అవసరాల కోసం యూరియా, ఎరువులు కొనుగోలు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, వారి కోసం ప్రత్యేకంగా ప్రతి గ్రామంలో లేదా క్లస్టర్ పరిధిలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని, సమావేశాలు ఏర్పాటు గురించి రెండూ లేదా మూడు రోజులు ముందుగానే మీడియా, ఊరి చాటింపు మరియు సోషల్ మీడియా ద్వారా రైతులు అందరికీ పూర్తి స్థాయిలో సమాచారం అందించి యాప్ పట్ల అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. అదేవిధంగా కొద్ది మంది ఏ.ఈ. ఓ లు తమ క్లస్టర్ పరిధిలో రైతులకు అందుబాటులో లేకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కావున అందరినీ కూడా పూర్తి స్థాయిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులు ఇబ్బందలు పడకుండా చేసే విధముగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. యూరియా, డీఏపి కొరత లేకుండా చూడాలని, ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీలు చేసి, మందులు అందు బాటులో ఉంచి, రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది.కార్యక్రమంలో జిల్లా యువజన నాయకు లు మంద చంద్రశేఖర్‌గౌడ్, మంద నవ్య, తదితరులు పాల్గొన్నారు.

మరువలేని మహానేత.. వైఎస్సార్

– మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
– క్యాంప్ ఆఫీస్ లో, పలుచోట్ల ఘన నివాళులు, సేవా కార్యక్రమాల నిర్వహణ

పాలేరు సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం రూరల్ బుధవారం దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటారని, మరువలేని మహానేత వైఎస్సార్ అని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఆ మహానేత వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి. ఘన నివాళులు అర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి..తుంబూరు దయాకర్ రెడ్డి నివాళు లర్పించి, అన్నదానం చేశారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం లో వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.ఆయా కార్యక్రమాల్లో మంత్రి పొంగలేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. పేదలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆ మహానేత ఆశయాలను కొన సాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా ల్లో..: ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యడ్లపల్లి సంతోష్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు ఏనుగు స్వరూప, బానోత్ నాగేంద్రప్రసాద్, బానోత్ దివ్య, బుర్రా మహేష్, నాయకులు భానోత్ సునీల్, హరినాథ్, భూక్యా లాల్ సింగ్, సర్పంచ్ పాపా నాయక్, బత్తిని మహేష్, లింగా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డకు గౌరవ డాక్టరేట్

సామాజిక సేవ, యువజన అభివృద్ధిలో విశేష కృషికి బానోత్ వెంకటేష్‌కు అరుదైన గౌరవం

పాలేరు సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని సంధ్య తండాకు చెందిన గిరిజన బిడ్డ బానోత్ వెంకటేష్ అరుదైన ఘనత సాధించారు. సామాజిక సేవలు, యువజన అభివృద్ధి రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తించిన ఆసియా వేదిక్ అంతర్జాతీయ సాంస్కృతిక, పరిశోధన క్రీడా అకాడమీ గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది.సాధారణ గిరిజన కుటుంబం నుంచి ఎదిగి, సామాజిక సేవా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్‌కు ఈ పురస్కారం దక్కడం సంధ్య తండాతో పాటు కూసుమంచి మండలానికే గర్వకారణంగా నిలిచింది. యువతను ప్రోత్సహించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది.ఆగస్టు 30న జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో వెంకటేష్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. అంతర్జాతీయ సదస్సులోనూ ఆయన పాల్గొని సామాజిక సేవ, యువజన అభివృద్ధి రంగాల్లో తన వంతు కృషి చేశారు.తండా నుంచి మొదలైన ప్రస్థానం.. గౌరవ డాక్టరేట్ వరకు సాగడం పట్ల సంధ్య తండా ప్రజలు, కూసుమంచి మండలానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

గిరిజన యువతకు వెంకటేష్ సాధించిన ఈ ఘనత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు

– ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
– అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం, సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు (MERA/MERU) కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుడు డా. కొరిపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు

ఖమ్మం సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్) తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) రాష్ట్ర అధ్యక్షులు, దళితరత్న డా. కొరిపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నట్లు కమిటీ తెలిపింది. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లైన 250 గజాల నివాస స్థలం, ఆసరా పెన్షన్, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై ప్రభుత్వం స్పందించడం అభినందనీయమని డా. కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు జీవో నంబర్ 679 ద్వారా ఉద్యమకారుల సంక్షేమానికి ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ గ్యారెంటీలు ఓట్ల కోసమేనా ?

ప్రజలకు సమాధానం చెప్పాలి

ప్రజా సమస్యలపై పాలేరు గడ్డ నుంచే పోరాటం

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే కందాళ

రైతులు, మహిళలు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హామీలు నెరవేర్చకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం: కందాళ హెచ్చరిక

పాలేరు సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్)

పాలేరు ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, 1000 రోజులు గడిచినా ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విమర్శించారు. పాలేరు రిజర్వాయర్ వద్ద బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో ఆయన మాట్లాడు తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలు, గ్యారెంటీల అమలులో విఫలమైందని ఆరోపించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలేరు ప్రజల సంక్షేమం కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని, తన తుది శ్వాస వరకు వారికి అంకితమవుతానని కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైతే, పాలేరు నుంచే ప్రజలను సమీకరించి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తులసీమియా బాధితులకు బ్లడ్ డొనేషన్



ఖమ్మం సెప్టెంబర్ 02(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోనే బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళక్షేత్రంలో జనసేన అధినేత , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . జిల్లా జనసేన నాయకులు సచ్చు స్రవంత్ ఖన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జనసేన నాయకులు , కార్యకర్తలు , పవన్ కళ్యాణ్ అభిమానులు హాజరయ్యారు . ఈ సందర్భంగా తులసీమియా బాధితులకు బ్లడ్ డొనేషన్ చేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు . పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా.. ప్రజాసేవా కార్యక్రమాలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సచ్చు స్రవంత్ ఖన్నా , మెడబోయిన కార్తిక్ యాదవ్ , షేక్ ఫయాజ్ , రచ్చ నాగరాజు , ఎగురీ వరప్రసాద్ , ఉత్తమ్ రాజు తదితరులు పాల్గొన్నారు .

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

– జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన ప్రతి కేసును సీరియస్ గా పరిగణించి, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బాలల సంక్షేమం, రక్షణ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లల సమస్యలపై అధికారులతో సమీక్షించారు.బాల్య వివాహానికి సంబంధించి హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు పోలీసులతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహం జరిగే అవకాశం ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే అడ్డుకోవాలని, వివాహం ఇప్పటికే జరిగితే నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచాలని సూచించారు.

ఫిర్యాదుపై ఒకసారి చర్యలు తీసుకున్న తర్వాత కేసును వదిలేయకుండా, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన బాలుడు లేదా బాలిక తిరిగి సంప్రదింపులకు రాకపోతే పోలీసుల సహకారంతో వారిని గుర్తించి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.గ్రామా స్థాయిలో బాల్య వివాహాల నివారణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే వారు వ్యక్తిగతంగా ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు డీసీపీవో కార్యాలయం, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

గతంలో నమోదైన బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు సంబంధించిన పెండింగ్ కేసులను సమగ్రంగా పరిశీలించి, తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితి, పెండింగ్‌కు కారణాలతో కూడిన నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లలను రక్షించిన అనంతరం వారి విద్యాభ్యాసానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల కోసం ఎదురుచూడకుండా అధికారులు ప్రోయాక్టివ్‌గా పనిచేసి బాలల హక్కులు, సంక్షేమాన్ని కాపాడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జెడ్. పి.సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, అదనపు ఎస్.పి ఎన్.బి రత్నం, డి. డబ్లు.ఓ జరీనా బేగం, డి.ఎం. హెచ్.ఓ డా.ఏ. శ్రీనివాసులు, జిల్లా ఎస్.సి, ఎస్.టి, బి. సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాలపై తహసీల్దార్లు పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 02:

జిల్లాలో కొనసాగుతున్న రెవెన్యూ కార్యక్రమాలను తహసీల్దార్లు సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, తమ మండలానికి సంబంధించిన ప్రతి అంశంపై తాజా గణాంకాలు, వాస్తవాలతో పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో భూభారతి, సాదాబైనామా, రీసర్వే, నక్షా సర్వే, మీ–సేవా, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, 22ఏ భూములు తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.

రెవెన్యూ సేవలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి, ప్రజలకు నిర్ణీత గడువులో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. పెండింగ్ ఫైళ్లపై నిరంతరం ఫాలోఅప్ చేయడంతో పాటు, కోర్టు కేసులకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు.సాదాబైనామా దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన కలెక్టర్, సాంకేతిక కారణాలతో పెండింగ్‌లో ఉన్న కేసులను లిఖితపూర్వకంగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి మండలంలో అనవసర పెండెన్సీ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

రీసర్వే పనులు వేగవంతం చేయాలి

జిల్లాలో కొనసాగుతున్న గ్రామాల రీసర్వే పనులను వేగవంతం చేసి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ప్రభుత్వ భూముల డిమార్కేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే దశల కోసం ముందస్తుగా గ్రామసభలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, శిక్షణ పొందిన సిబ్బందిని రీసర్వే బృందాలతో సమన్వయం చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. 22ఏ కింద ఉన్న భూముల విషయంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములను స్పష్టంగా గుర్తించి, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయేతర భూములకు సంబంధించిన డీనోటిఫికేషన్, భూమి స్వభావ మార్పు తదితర అంశాలపై ఫైళ్లను 60 రోజుల పాటు పెండింగ్‌లో ఉంచకుండా ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే భూముల కేటాయింపు, రీసర్వే, ఇతర రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైతే పునఃపరిశీలన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు అందించే జాబితాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులు, అనర్హులను స్పష్టంగా గుర్తించి సంబంధిత వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రజాపాలనలో దరఖాస్తు చేయని అర్హులైన వారు ప్రస్తుతం అందుబాటులో ఉన్న పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులకు సంబంధించి ఎల్–1, ఎల్–2, ఎల్–3 కేటగిరీల లబ్ధిదారుల జాబితాలను మరోసారి పరిశీలించి అవసరమైన వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఆర్.డి.ఓ నవీన్, గృహ నిర్మాణ శాఖ పి.డి ఉపేందర్ రెడ్డి, మండల తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్

- 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన ర్యాలీ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 2, ప్రజా కలం:

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ ప్రజలకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. కృష్ణారెడ్డి బంగ్లా నుంచి ప్రారంభమైన ర్యాలీ 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో కృష్ణవేణి చౌక్ వరకు కొనసాగింది. అనంతరం అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. అంజనేయ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్. కేశవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సామాన్య ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించారని వారు విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి పాలకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నిరసన కార్యక్రమాల ద్వారా ఎండగడతామని తెలిపారు. మాట తప్పడం, ప్రజలను మోసం చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుందని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన

ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న 420 హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల, పద్మ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు సాకి డేవిడ్, సత్యాన్న, తిమ్మప్ప, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, కుమ్మరి సునీత రాము, లత రామకృష్ణ, చిత్తరి మంజుల రాణి కిరణ్, చంటన్న, టీఎన్ఆర్ జగదీష్, గువ్వల గోపాల్, దుబన్న, మోహన్ యాదవ్, నరసింహులు, పటేల్ జనార్దన్‌రెడ్డి, కోటేష్, రాఘవేంద్రరెడ్డి, అంగడి బసవరాజ్, సూర్య గౌడ్ తదితర పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వర్ధన్నపేటకు కొత్త 'కమాండర్'.. సంజీవరావు!

నూతన సీఐగా బాధ్యతల స్వీకరణ

- శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యమన్న అధికారి

అసాంఘిక కార్యకలాపాలకు చెక్.. - ప్రతి గ్రామంలో పటిష్ట నిఘా

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన

సెప్టెంబర్ 02 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సంజీవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన సంజీవరావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ సంజీవరావు మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా తన విధులను నిర్వహిస్తానని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు నిస్వార్థ సేవ అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించే ప్రతి పౌరుడికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, చట్టాన్ని అతిక్రమించే వారిపై మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అసాంఘిక కార్యకలాపాలకు తావులేదు

వర్ధన్నపేట మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని సీఐ సంజీవరావు తెలిపారు. శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీసు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొంటూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

యువతకు సీఐ ప్రత్యేక సూచన

నేటి యువతే రేపటి సమాజానికి బలమైన పునాది అని సీఐ సంజీవరావు అన్నారు. యువత మత్తు పదార్థాలు, మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల కారణంగా యువత జీవితాలు నాశనమవుతున్నాయని, వాటి నిర్మూలనకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు.మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై కఠిన నిఘా ఉంచడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్

పోలీసు అంటే భయం కాదు.. భరోసా అనే భావన ప్రజల్లో మరింత బలపడేలా పనిచేస్తానని సీఐ సంజీవరావు తెలిపారు.

ఆపదలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి చట్టపరిధిలో సత్వర న్యాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు, పోలీసుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. మహిళల భద్రత, యువత సంరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

అహర్నిశలు శాంతిభద్రతల కోసం కృషి

వర్ధన్నపేట మండలంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుందని సీఐ సంజీవరావు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని పేర్కొన్నారు.

ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం, సమాజంలో శాంతి నెలకొల్పడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారం, పోలీసుల అప్రమత్తతతో వర్ధన్నపేటను మరింత ప్రశాంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూతన సీఐ సంజీవరావు పేర్కొన్నారు.వర్ధన్నపేటలో కొత్త సీఐగా సంజీవరావు బాధ్యతల స్వీకరణతో పోలీసు వ్యవస్థ మరింత చురుగ్గా పనిచేస్తుందనే ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

ఎటపాక మండలం చోడవరం గ్రామంలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి వేడుకలు

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, సెప్టెంబర్, 02

స్వర్గీయ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఎటపాక మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చోడవరం గ్రామంలో వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ని మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను ప్రజలకు అందించిన సంక్షేమాన్ని అర్థవంతంగా వివరించడం జరిగింది. రాజన్న లేని లోటును తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రూపంలో ప్రజలు ఆదరిస్తున్నారని చీకటి రాజ్యం నుండి మరల జగనన్న సంక్షేమ పాలన రావటం ఖాయమని ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, (పెద్దోడు) రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి (ఎటపాక మండల సోషల్ మీడియా విభాగం కమిటీ అధ్యక్షుడు) యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశి కుమార్, మండల జనరల్ సెక్రెటరీ ఆకుల దయాకర్ మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల కార్యదర్శి ముక్కు కల్పన, మండల రైతు విభాగం అధ్యక్షుడు ధారా రమేష్, ఎలమొలు రమేష్, ఘంటసాల రవి, చల్లమణి, పేరాల మోహన్ రావు, పోడియం నాగేశ్వరరావు, సోడే నాగేశ్వరరావు, పేరాల సత్యనారాయణ, బుద్ధుల లక్ష్మయ్య, బుద్ధుల ప్రవీణ్, సోయం రాంబాబు , సోడే బాబు, గుండి కృష్ణ, ఇర్ప నాగేశ్వరరావు, గుండి కోటేశ్వరరావు, తెల్లం నవీన్ బాబు, కురుసం రాజశేఖర్, కురసం రాంబాబు, ఊకె మహేష్ బాబు , కర్రి వెంకన్న, పేరాల గోపన్న, చుట్ట అప్పల్ రెడ్డి, మారాసు నాగేశ్వరరావు, వీరయ్య, సోడే విష్ణు, పోడియం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 02, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్ రావు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఎంతో మార్పు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. ప్రజల కోసం జీవించి, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోట్ల మహేంద్ర, పర్వతగిరి ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత – రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, ఎస్సీ సెల్

జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల కనకరాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పిన్నింటి సునీల్ రావు, నరెడ్ల సూరయ్య, కత్తుల ఐలయ్య, అతి కుమారస్వామి, చౌద సుధాకర్, పోకల శంకర్, చీకటి రాజేష్, మధుగాని శ్రీకాంత్, నరెడ్ల సంతోష్, బుద్దె రాకేష్, చీదురు తిరుపతి, బోట్ల వెంకటేశ్వర్లు, చిన్న పెల్లి నిరంజన్, జనగం శ్రావణ్, పుల్లూరు సమ్మయ్య, ఎండి సుల్తానా, గూగులోతు భాస్కర్, భూక్యా రమేష్, అభిమానులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు.

బెడ్లు లేక నేలపైనే చిన్నారి చికిత్స!

ఒకే బెడ్‌పై ముగ్గురు చిన్నారులు.. ఫ్యాన్లు పనిచేయక, పారిశుధ్యం కరువు

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 2, ప్రజా కలం:

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి చిన్నపిల్లల వార్డులో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. రోగుల సంఖ్యకు సరిపడా బెడ్లు లేక ఓ చిన్నారిని నేలపైనే పడుకోబెట్టి చికిత్స అందిస్తున్న పరిస్థితి కనిపించింది. మరోవైపు ఒకే బెడ్‌పై ముగ్గురు చిన్నారులను పడుకోబెట్టి ఇంజక్షన్లు ఇస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లల వార్డులో ఫ్యాన్లు పనిచేయకపోవడం, పారిశుధ్య పరిస్థితులు సరిగా లేకపోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు బెడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలని, వార్డులో పరిశుభ్రతను మెరుగుపరచాలని వారు కోరుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓటర్ లిస్టు మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ

ఎండపల్లి, సెప్టెంబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) మండలం లోని గుల్లకోట గ్రామపంచాయతీ కార్యా లయం లో బుధవారం రోజున ఓటర్ లిస్టు మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ ఓటర్ లిస్ట్ మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ మండల ఆర్ ఐ అన్వేష్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఆర్ ఐ అన్వేష్, రెవెన్యూ సిబ్బంది, జిపిఓ బిఎల్ఓ లు పొడేటి సువర్ణ, బోసారపు భూలక్ష్మి, కొప్పుల పుష్పల, అందరూ కలిసి గ్రామంలోని మూడు భూతులలో ఉన్న 97,98,99 బూతుల లో ఓటర్ లిస్టులో ఉన్న ఓటర్లు మార్పులు చేర్పుల కోసం ఇచ్చిన నోటీసులను తీసుకొని వచ్చిన ఓటర్లు అందరూ భారీ సంఖ్య లో గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసులు తో వచ్చిన వారందరికీ బిఎల్ఓ లు దగ్గరుండి ఓటర్ల మార్పులు చేర్పుల సమస్యను పూర్తిచేసి ఫోటోలు దించుకొని క్లియర్ చేశారు.

భూ వివాదంలో దాడి.. ముగ్గురు నిందితులకు రిమాండ్

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 2, ప్రజా కలం:

భూ వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో ముగ్గురు నిందితులను మల్దకల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురువ తిరుమలేశు, కురువ నరసింహులు, కురువ జయన్నలు భూ వివాదం విషయంలో అదే గ్రామానికి చెందిన కురువ నరసింహులుపై ఈ నెల 26న రాత్రి దాడికి పాల్పడ్డారు. కట్టెలు, చేతులతో దాడి చేయడంతో బాధితుడికి రక్తగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు మల్దకల్ ఎస్ఐ కొండ శ్రీహరి ఈ నెల 27న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో వారిని జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. భూ వివాదాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు దారితీయకుండా, సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయించాలని అధికారులు సూచించారు.

బుగ్గారం "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల"లో మండల స్థాయి క్రీడలు

వెల్గటూర్, సెప్టెంబర్ 2, ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా, బుగ్గారం మండల కేంద్రంలో గల "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల " ఆవరణలో ఈ నెల 9 నుండి మండల స్థాయి "ఎస్ జి ఎఫ్" క్రీడా పోటీలను నిర్వహించను న్నట్లు మండల విద్యాధికా రి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల విద్యా వనరుల కార్యాలయంలో మండలం లోని పీఈటి, పిడి లతో సమావేశం నిర్వహించి, మండలంలో పాఠశాలల క్రీడల సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తీర్మానించారు. ఈనెల 9న అండర్ 14, అండర్ 17 బాయ్స్ కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. 10న అండర్ 14, అండర్ 17 బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, 11న అండర్ 14 అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెటిక్స్ ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు వివరించారు. అండర్ 14 లో పాల్గొన దలచిన విద్యార్థినీ విద్యార్థులు 1-1-2013 నుండి 1-1-2010 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. అలాగే కబడ్డీ అండర్ 14 బాయ్స్ 51 కేజీలు అండర్ 17 బాయ్స్ అండ్ అండర్ 17 గర్ల్స్ 55 కేజీలు అండర్ 14 గర్ల్స్ 48 కేజీల లోపు ఉండవలెను పేర్కొన్నారు . క్రీడలకు సంబందించిన పూర్తి వివరాల కోసం పిడి అరుణ్ కుమార్ ను ఫోన్ నెంబర్ 9492210441 ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్, జడ్పిహెచ్ఎస్ బుగ్గారం ఫిజికల్ డైరెక్టర్ అరుణ్ కుమార్, కేజీబీవీ పీఈటీ మహేశ్వరి, సీఆర్పి తిప్పర్తి పురుషోత్తం పాల్గొన్నారు.

జనసేనానికోసం.. జనసేవతో జన్మదిన వేడుకలు!

- వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా పవన్ కళ్యాణ్ బర్త్‌డే సంబరాలు
- రైతు శ్రామికులకు టిఫిన్ బాక్సులు.. ఆస్పత్రి రోగులకు పండ్ల పంపిణీ
- అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్.. భారీగా తరలివచ్చిన జనసైనికులు

సెప్టెంబర్ 2 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాలతో జనసేనాని పుట్టినరోజును ప్రత్యేకంగా నిర్వహించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో రైతు శ్రామికులతో కలిసి జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శ్రామికులకు టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు. అనంతరం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీ సంఖ్యలో చేరుకుని కేక్ కట్ చేసి జనసేనాని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జనసేన నాయకులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బర్ల శివ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం జనసేన ప్రత్యేకత అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో శ్రీ ఆంజనేయులు రాజవారపు, నునవత్ స్వర్ణ సంతోష్ నాయక్, భైరపాక భరత్ కళ్యాణ్, కొత్తూరు అంజి, భాషిపాక రాజ్ కుమార్, మొగ్గల రఘుమోహన్, పెల్లి రాజ్ కుమార్, తూళ్ళ శ్రవణ్, అంజయ్య, బర్ల విశాల్, మంద అన్వేష్, దుబ్బాక రాకేష్, శ్రీధర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో జగదాంబ సేవాలాల్ ఆలయ పునర్నిర్మాణం

శివుని తండ 2 (సీతా భాయి తండ) లో ఘనంగా శంకుస్థాపన.. పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్..

నిర్మల్ ,సెప్టెంబర్ 2(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): కుభీర్ మండలంలోని శివుని తండ 2 (సీతా భాయి తండ) లో గ్రామంలో శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ సీజీఎఫ్ నిధులు రూ.30 లక్షలతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే, పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయం బంజారా సమాజానికి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆలయమని, ఆలయ పునర్నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు అన్నారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు

శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు తమ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రహదారి, మొబైల్ నెట్వర్క్, త్రీ ఫేస్ విద్యుత్, తాగునీరు, భూముల పట్టాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, రేషన్ బియ్యం వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, వీరేగం తండ నుంచి శివుని తండ వరకు సుమారు మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులను గ్రామానికి పంపించి పరిస్థితిని పరిశీలిస్తామని, అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నెట్వర్క్ సమస్య పరిష్కారానికి కృషి...

శివుని తండలో మొబైల్ నెట్వర్క్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ బీఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రేషన్ బియ్యం గ్రామంలోనే అందించేలా చర్యలు....

రేషన్ బియ్యం కోసం గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన, ఇకపై గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా అదే గ్రామంలో రేషన్ బియ్యం అందించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేయిస్తానని తెలిపారు.

కుల ధ్రువీకరణ పత్రాల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తా...

బంజారా ప్రజలకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాల సమస్యను కూడా గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమ కుల ధ్రువీకరణ పత్రాలను ఓబీసీ కేటగిరీలో మార్చే అంశంపై సమస్యలు ఉన్నాయని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, బంజారా ప్రజలకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

భూముల పట్టాల కోసం కృషి.....

గ్రామంలో ఎక్కువ కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయని, భూములకు సంబంధించిన పట్టాల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారికి భూముల పట్టాలు అందేలా ప్రభుత్వ స్థాయిలో కృషి చేస్తానని, అవసరమైతే ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజల తరఫున పోరాడుతానని హామీ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన జరగడం, గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీలు ఇవ్వడంతో శివుని తండ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దశదిన కర్మ పాల్గొని మాసాని యాకూబ్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత సంఘం నాయకులు

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 02, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాసాని యాకూబ్ భార్య మరియా అనారోగ్య కారణం చేత ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల దళిత నాయకులు పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. యాకూబ్ కుటుంబాన్ని మనోధైర్యం కల్పించిన దళిత నాయకులు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఫెలోషిప్అవార్డు గ్రహీత జంగిలి బాబు, దళితరత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు జిల్లా కనకయ్య, రోల్లకల్ సర్పంచ్ మంగ నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జీడి గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరుకుడు రవీందర్, సీనియర్ నాయకులు వంగల రవీందర్, ఏనుగల్లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, రాపాక యాకయ్య, చిన్నపాక శ్రీకాంత్, బొట్ల మధు, బొట్ల భాస్కర్, పసుల శ్రీనివాస్, కంది కట్ల స్మైలాబ్, గడ్డం ఉదయ్, రాపాక ప్రభాకర్, రాపాక రమేష్, బోట్ల కుమార్, కందికట్ల భాస్కర్, కందికట్ల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

మల్హార్, సెప్టెంబర్ 2 ప్రజాకలం ప్రతినిధి..మండలంలోని నాచారం ఇందిరమ్మ పథకం పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని బుధవారం భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ పేర్కొన్నారు. మండలంలోని నాచారం జీపీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల నీ తనిఖీ చేయడం జరిగింది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గత్తిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని చూచిండం జరిగింది అలాగే ఆన్సన్పల్లి జీపీ పరిధిలో జరుగుచున్న ఫారం ఫాండ్ నీ సందర్శించి కూలీలకు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ క్రాంతి కుమార్ ఎంపీవో మల్లికార్జున్ రెడ్డి, ఏపీఓ గిరి హరీష్, సర్పంచ్ వార్డు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం

- ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 2, ప్రజా కలం: మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, నూనెగింజల పంటలు, భూసార పరీక్షల

ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ డీపీడీ జగ్గు నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరగడంతో పాటు పురుగులు, తెగుళ్ల ప్రభావం తగ్గుతుందని, భూమిలో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ సంచాలకులు ప్రతాప్ మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, పరీక్షల సూచనల మేరకే ఎరువులను వినియోగించాలని సూచించారు. దీంతో ఎరువుల ఖర్చు తగ్గించుకోవడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్న, సర్పంచ్ తిమ్మప్ప, ఉపసర్పంచ్ కిష్టన్నతో పాటు రైతులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల సందర్శన, తనిఖీలు నిర్వహించిన ఎంఈఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్

(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 02, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ను బుధవారం పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే. నవీన్ కుమార్ కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తరగతి గది పాఠ్యాంశ బోధనను పరిశీలించారు, విద్యార్థులను సంబంధిత విషయాలపై ప్రశ్నలు అడిగారు. వంటశాల పరిసరాలను మరియు భోజన పదార్థాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల డైరీలు, ఎఫ్ఎల్ఎం రిజిస్టర్ లు, హాజరు రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా అందజేసిన స్కూల్ బ్యాగులను వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, సీఆర్ టి లు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య...

బెల్లంపల్లి టౌన్ , సెప్టెంబర్ 2 ప్రజాకలం ప్రతినిధి.. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసినా సమస్యలు, పాలన వైఫల్యం కనిపిస్తుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సీసీ రోడ్స్, డ్రైన్స్, పార్క్స్, స్కూల్స్, వంద పడకల ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్, వంటి అనేక అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కేవలం నియోజవర్గ అభివృద్ధి కోసమే పాటుపడ్డాను అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్థానికంగా ఉండకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడ ,పాలన లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచేంతవరకు రానున్న రోజుల్లో నియోజవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శ్రావణ శోభ

రుద్రంగి, సెప్టెంబర్ 02,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శ్రావణ శోభ సంతరించుకుంది. భక్త ప్రహ్లాద పర్వతం పై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కి శ్రావణ మాసం సందర్భంగా ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే భక్తులు క్యూలో నిలబడి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణ మాసంలో పౌర్ణమి తర్వాత స్వామి వారికి బియ్యం ఇచ్చి మొక్కులు తీర్చుకోవడం పురాతనం నుండి ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. గోవిందా.. గోవిందా అంటు ఆలయ ప్రాంగాణమంతా మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలస కమిటి అన్ని ఏర్పాట్లు చేసారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బృందం బందోబస్తు నిర్వహించారు.

దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

రుద్రంగి, సెప్టెంబర్ 02,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖఎర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా వైఎస్ చిత్రపటానకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్, అక్కెనపెల్లి శ్రీనివాస్, ఎర్రం అరవింద్, కేసిరెడ్డి నర్సారెడ్డి, బోదాసు గంగరాజం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల ఆలయ నమూనాలో ఓదెల మల్లన్న పునర్నిర్మాణం

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి,అధికారుల తో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు, అర్చకులు ఆయనకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలకగా,ఆయన శ్రీ మల్లికార్జున స్వామి,భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించి ప్రజల సుఖశాంతులు,రాష్ట్ర అభివృద్ధి,రైతులు-యువత సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి మంజూరైన నిధులతో,శ్రీశైల ఆలయ నిర్మాణ నమూనాలు మరియు ప్రత్యేక ఆకర్షణలను పరిశీలించడం జరిగిందని,తదనుగుణంగా అనుమతులు పొంది ఓదెల ఆలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ ఈవో,ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జనసేన నాయకులు

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 2, (ప్రజాకలం) ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బెల్లంపల్లి లో జనసేన ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పేరున ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అయిన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి జనసేన నాయకులు సలిగంటి శ్రీనివాస్, రొడ్డ శేఖర్,మేకల పవన్ కళ్యాణ్,ఇట్టిపాముల కృష్ణ,శనిగరపు దుర్గాప్రసాద్, మాదే రాజేష్ ,చిలుముల శ్రవణ్,గోర్ల రమేష్ పిడుగు,గంగాధర్,విశ్వ,సాయి, తదితరులు పాల్గొన్నారు...

వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

- జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంగనబట్ల దినేష్

వెల్గటూర్, సెప్టెంబర్ 2, ప్రజాకలం, ప్రతినిధి :

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రజా నాయకుడని, ఆయన సేవలు చిరస్మరణీయమైనవని జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్ అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరు అక్కడ ఆవిష్కరించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించి అనేక కుటుంబాలకు భరోసాను కల్పించారని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో ఆయనను గుర్తు చేస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ.రైతుల సంక్షేమానికి వైఎస్సార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయాయని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితులల్లో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ఎంతోమందికి ప్రాణదాయకంగా మారిందని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన వైఎస్సార్ ప్రజా నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు కాసరపు బాల గౌడ్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు అప్పం తిరుపతి, మండల యువజన నాయకులు, జిల్లా యువజన నాయకులు, చీఖ× నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అధోగతి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

- ధర్మపురిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ

వెల్గటూర్, సెప్టెంబర్ 2, ప్రజాకలం, ప్రతినిధి

కాంగ్రెస్ "వెయ్యి రోజుల పాలన" లో తెలంగాణ అధోగతి పాలయిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, జగిత్యాల జిల్లా, ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల వైఫల్యాలను ఎండగడుతూ 420 మీటర్ల పొడవైన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి కావస్తున్న, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ దంలో గోరంగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, తాము చేపడుతున్న పోరాటాలను ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు 13 డిక్లరేషన్లను గుర్తుచేస్తూ, ప్రతి హామీ ప్రజలకు స్పష్టంగా కనిపించేలా 420 మీటర్ల పొడవైన బ్యానర్ ను ప్రదర్శించినట్లు వివరించారు. 30-40 సంవత్సరాల రాజకీయ అనుభవంలో రేవంత్ రెడ్డి వంటి ముఖ్యమంత్రిని తాను ఎప్పుడూ చూడలేదని, ఆయన పూటకో మాట మార్చుతాడని విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని, ప్రతి గింజ కొంటామని నమ్మ బలికి మోసం చేశారని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఆశ చూపి ఓట్లు వేయించు కున్నారని ఆరోపించారు. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఎస్సీ వర్గాలను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, నోటిఫికేషన్లు ఇస్తామని, అలాగే రూ. 4 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. మైనార్టీ, ఎస్టీ, మహిళా, రైతు మరియు బీసీ డిక్లరేషన్ల పేరిట అన్ని వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, గొప్ప చరిత్రను సృష్టించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీరు అందించారని తెలిపారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందించి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణలోని ప్రజలందరినీ ఆదుకున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాలల్లో 500 పడకల ఆసుపత్రులతో పాటు మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఖరి ఎలా ఉంటే మంత్రుల ప్రవర్తన కూడా అలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ధర్మపురి నియోజకవర్గం నుంచి ఎన్నికైన మంత్రి లక్ష్మణ్ కుమార్ కూడా నిరూపించలేని ఆరోపణలు తన పై చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు తాము చేసిన అభివృద్ధి తెలుసని, 1600 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశానని, . లక్ష ఎకరాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 'దళిత బంధు' వంటి గొప్ప కార్యక్రమం పగడ్బందీగా అమలు జరిగిందని స్పష్టం చేశారు తాను సంక్షేమ మంత్రిగా ఉన్న సమయంలో దివ్యాంగులకు అవసరమైన త్రీ-వీలర్స్, బ్యాటరీ వీల్‌చేర్స్, స్కూటీలు,ల్యాప్‌టాప్‌లు, వినికిడి పరికరాలు మరి యు సైకిళ్లను అందించినట్లు తెలిపారు. ధర్మపురి నియోజక వర్గంలో శాంతిభద్రతలు క్షీణించాయని, సాధారణ ప్రజల ఫిర్యాదులపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లు కేవలం అధికారంలో ఉన్నవారు చెప్పినట్లు మాత్రమే నడుస్తున్నాయని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డాడు. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణామాఫీ, మహిళలకు మహాలక్ష్మి పథకం సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మెట్‌పల్లిలో మండల స్థాయి పద్యపఠన పోటీలు

- జిల్లా స్థాయికి యు.ప్రణవి, జి.అక్షయ ఎంపిక

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 2(ప్రజా కలం): విద్యార్థుల్లో తెలుగు భాషపై మక్కువను పెంపొందించడంతో పాటు ప్రాచీన పద్య సాహిత్యంపై అవగాహన, నైతిక విలువలను పెంపొం దించేందుకు తెలుగు భాషా ఫోరం, జగిత్యాల ఆధ్వర్యంలో బుధవారం మెట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి పద్యపఠన పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో పూటికూరి మహేందర్‌రెడ్డి, ఎంఈఓ కనకతార హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగం లో విద్యార్థులు మాతృభాషను విస్మరిం చకుండా ప్రాచీన పద్యాల ద్వారా తెలు గు భాషా సంస్కృతి, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. స్పష్టమైన ఉచ్ఛారణ, భావయుక్తమైన రాగాలాపనతో పద్యాలను ఆలపించిన విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ప్రముఖ కవులు మర్రి భాస్కర్, పెండెం శివానందం న్యాయనిర్ణేతలుగా వ్యవ హరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలకు అభినందనలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థు లందరికీ అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సొప్పరి శ్రీనివాస్, విజయ్‌సేన్, టీ. నవీన్‌కు మార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు విజయ వంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్ర మంలో మండలంలోని వివిధ పాఠశా లలప్రధానోపాధ్యాయులు,తెలుగు భాషా ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా జూని యర్ విభాగం యు. ప్రణవి, సీనియర్ విభాగం జి. అక్షయ ఎంపికయ్యారు.

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్‌పై

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

టిఆర్ఎస్ టౌన్ కన్వీనర్ మత్తమారి శశికాంత్

బెల్లంపల్లి సెప్టెంబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్ కే. అనిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ లో బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ బోడ జనార్దన్ ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ మత్తమారి శశికుమార్ పార్టీ శ్రేణులతో కలిసి తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మత్తమారి శశికాంత్ మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా ఒక రాజకీయ నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు.పోలీస్ ఉద్యోగంలో ఉన్న వ్యక్తి చట్టాన్ని, పోలీస్ శాఖ క్రమశిక్షణను, ఉద్యోగ నియమావళిని గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, అలాంటి వ్యక్తి పోకిరిలా వ్యవహరిస్తూ మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సరి కాదన్నారు.కానిస్టేబుల్ కే. అనిల్ చేసిన వ్యాఖ్యలపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, వర్తించే చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి, శాఖాపరమైన విచారణ చేపట్టి,నేరం రుజువైతే ఉద్యోగం నుంచి తొలగించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసు యూనిఫామ్‌లో ఉన్న ప్రతి వ్యక్తి చట్టానికి లోబడి, ప్రజలకు ఆదర్శంగా వ్యవహరించాలి. రాజకీయ భేదాలు ఉండవచ్చు కానీ ఒక మహిళా ప్రజాప్రతినిది, రాజకీయ నాయకురాలిపై వ్యక్తిగతంగా, అనుచితంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదు. పోలీస్ శాఖలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యవహారానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని మత్తమారి శశికాంత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు కందుల స్వరాజ్, బండారి రేవంత్, కార్తీక్, శ్రవణ్, మహంతి, శ్రీనాథ్, శ్రవణ్, ఇండ్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో ఘనంగా వన మహోత్సవం

7, 16, 26 వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ ప్రారంభం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాకలం) పర్యావరణ పరిరక్షణతో పాటు మెట్‌పల్లి పట్టణాన్ని హరితమయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 7, 16, 26వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే హరిత మెట్‌పల్లి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బొడ్ల రమేశ్, అర్సె వనజ, ధర్మపురి స్వరూప, గుడికందుల అజయ్, పందిరి రమేశ్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, నాయకులు రాంబాబు, ధర్మపురి వేణుగోపాల్, అరిసె మురళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్ నాయక్,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, పట్టణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి కుటుంబం తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

ఘనంగా జననేత దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నంబులాద్రి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు,జండా చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి,బాణాసంచా కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి,మాతా శిశు ఆసుపత్రిలో పండ్లు,బెడ్లు పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్,పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే జాతీయ భావంతో పోరాటాలు చేసి,1997లో బాసర నుండి శ్రీశైలం వరకు తెలంగాణ సస్యశ్యామలం యాత్ర చేపట్టిన అసలైన ఉద్యమకారుడని ప్రదీప్ కుమార్‌ను కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాధారణ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఆయన, భవిష్యత్తులో మరిన్నితైన్నత పదవులు చేపట్టాలని,రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల పక్షాన బీజేపీ పార్టీ శ్రేణుల పక్షాన దుగ్యాల ప్రదీప్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు,మేకల శ్రీనివాస్,పోల్సనీ సంపత్ రావు,కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్,వొల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్,రాజం మహంతి కృష్ణ, సంపత్,శ్రీనివాస్,జాపతి రాజేష్,బొడ్డుపల్లి అంజి,బోలవేణ సురేందర్, సుబ్బు, మల్లయ్య,శీలరపు మహేష్,ముంజ రాజేంద్రప్రసాద్,మామిడి ఉమేష్,పడాల శ్రీధర్,అంజిబాబు,తాళ్ల లక్ష్మణ్,కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత భూముల జాబితాల రూపకల్పనలో అత్యంత జాగ్రత్త వహించాలి

దేవాదాయ శాఖ భూములపై ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించాలి - అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజా కలం)

జిల్లాలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను 22-ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాల తయారీ, పరిశీలన, తుది ఖరారుపై జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ మరియు ఆ శాఖ సిబ్బందితో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ దేవాలయాలు, ఇతర దేవాదాయ సంస్థలకు చెందిన భూముల సర్వే నంబర్లు, ఉప విభాగ సంఖ్యలు, విస్తీర్ణం, భూమి వర్గీకరణ, యాజమాన్య వివరాలు, రెవెన్యూ మరియు దేవాదాయ శాఖ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే 22-ఏ జాబితాలను తుది ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సంబంధిత రికార్డులను పరస్పరం సరిచూసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ భూములు పొరపాటున జాబితా నుంచి మినహాయించబడకుండా, అలాగే తప్పుడు సర్వే నంబర్లు లేదా విస్తీర్ణాలు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, దేవాదాయ శాఖ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఎలాంటి లోపాలు, అనధికార మార్పులు లేదా మినహాయింపులు చోటుచేసుకోకుండా ప్రతి ప్రతిపాదనను బాధ్యతాయుతంగా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, దేవాదాయ శాఖ రిజిస్టర్లు మరియు ఇతర ఆధారాలను సమగ్రంగా ధృవీకరించిన అనంతరమే జాబితాలను ఖరారు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, సంబంధిత భూముల విషయంలో ప్రభుత్వ ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సమగ్రంగా పరిశీలించిన, దోషరహితమైన తుది 22-ఏ నిషేధిత భూముల జాబితాలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల బకాయిలకు నెల రోజులు గడువు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - ఆర్ఆర్ యాక్ట్ కింద డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తుల జప్తునకు ఆదేశం

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వం పొందాల్సిన బకాయిలను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సదరు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని సూచించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లకు సంబంధించి తహసీల్దార్లు,సబ్ రిజిస్ట్రార్లు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత రైస్ మిల్లర్ల ఆస్తుల వివరాలను పూర్తిస్థాయిలో గుర్తించి,బకాయిల రికవరీకి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించి,డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి మొత్తం బకాయి మొత్తాన్ని నెల రోజుల్లోగా పూర్తిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులో చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపు,రికార్డుల పరిశీలన,బకాయిల నిర్ధారణ తదితర అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులో బకాయిల వసూళ్లు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత తహసీల్దార్లు,సబ్ రిజిస్ట్రార్లు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

వర్గీకరణతో ఉద్యమం ఆగదు..

ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యం - అన్ని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం : ఎమ్మార్పీఎస్ నాయకులు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాకలం): వర్గీకరణ సాధించినంత మాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగిపోలేదని, ప్రజా సంక్షేమం వైపు తమ ప్రయాణం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి రేణికుంట్ల సాగర్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీ ఎన్నికల సమావేశంనిర్వహించారు. చెట్టుపెల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రేణికుంట్ల సాగర్ మాదిగ, చెట్టుపెల్లి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల, గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కోరుట్ల మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. వర్గీకరణతో ఉద్యమం ఆగదని, కేవలం మాదిగ సమాజానికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని అణగారిన వర్గాల సంక్షేమం, హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ అనేక సామాజిక పోరాటాలు నిర్వహించిందని నాయకులు తెలిపారు. అందుకే ఇతర కుల, సామాజిక ఉద్యమ సంఘాలకు కూడా ఎమ్మార్పీఎస్ ఆదర్శంగా నిలిచిందన్నారు. 32 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఎన్నో ఒడిదుడుకులు, కుట్రలు, వెన్నుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ మాదిగ సమాజం అండతోఉద్యమం నిరంతరం ముందుకు సాగుతోందని అన్నారు. ఇకపై కూడా సమాజ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

నూతన కమిటీ ఎన్నిక... కార్యక్రమంలో బాగంగా ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా

లింగంపల్లి నరేశ్, అధికార ప్రతినిధిగా ముక్కినపల్లి గంగా నరసయ్య మాదిగ, మారంపల్లి వినోద్ ను ఎన్నుకున్నారు. ఎంఎస్పీ కోరుట్ల మండల అధ్యక్షుడిగా శనిగారపు రాజయ్య, ఉపాధ్యక్షులుగా జాగర్ల రాజయ్య, నూతపల్లి గణేశ్, మారంపల్లి భూమయ్య, గంగాధర్, శనిగారపు వినోద్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం, బోనగిరి కిషన్, కాశవతుల లక్ష్మీరాజ్యం తో పాటు జాగర్ల మహేశ్, జాగర్ల శేఖర్, నరేష్ జాగర్ల, గంగరాజం, మంతెన గంగా నరసయ్య, శంకర్, కొంద్ర లక్ష్మణ్, కొమ్మి శేఖర్, బంగారి రాజం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిందూ మహిళలపై అరాచకాలు

- కలెక్టరేట్ ఎదుట మహిళా సురక్షా వేదిక భారీ ధర్నా

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో హిందూ మహిళలే లక్ష్యంగా అసాంఘిక శక్తులు అరాచకాలకు పాల్పడుతున్నాయని, యువతులు,విద్యార్థినులకు రక్షణ కరవైందని ఆరోపిస్తూ మహిళా సురక్షా వేదిక ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రేమ పేరుతో మోసగించడం,బ్లాక్‌మెయిల్ చేయడం,మతం మార్చడం,చిత్రహింసలకు గురిచేయడం వంటి దారుణాలు నిత్యకృత్యమైనా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని నాయకులు మండిపడ్డారు. తుక్కుగూడ నర్సు అత్యాచారం,హత్య కేసు దోషిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని,ఇల్లందులో బీటెక్ విద్యార్థినిపై వేధింపులు,గోల్నాకా బెదిరింపులు, మాదాపూర్ ఆత్మహత్య వంటి ఘటనలపై సత్వర విచారణ

జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా బుజ్జగింపు రాజకీయాలను వీడకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఠాకూర్ తారబాయి,కందుల సంధ్యారాణి, నిర్మల,భారతి,రాయకం ఝాన్సీ,రంగు వాణి,బండి మమత,అట్ల రజిత,బెజ్జంకి దిలీప్,కావేటి రాజగోపాల్,ఉయ్యాంకార్ సాయి కుమార్,రామగిరి అఖిల్,వూసల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రామగుండం ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పలు ప్రభుత్వ పాఠశాలలు,అల్లూరు యూపీహెచ్‌సీ, లక్ష్మీపురం-వీర్లపల్లి రహదారి పనులను పరిశీలించారు. రామగుండం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మార్కండేయ కాలనీ గోదావరిఖని ఉర్దూ మీడియం పాఠశాల,అడ్డగుంటపల్లి ఎంపీపీఎస్ పాఠశాల,సంజయ్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాల,అల్లూరు ఎంపీపీఎస్ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ నరసింహపురం- న్యూ మారేడుపాక,వీర్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల,చైతన్యపురి ఎంపీపీ.ఎస్ పాఠశాల,46వ డివిజన్ శాంతినగర్ ఎంపీపీఎస్ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు,పాఠశాల భవనాల పరిస్థితి,మరమ్మతు పనులు,కిచెన్ షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. గోదావరిఖని ఉర్దూ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ తరగతి గదిని ప్రారంభించారు. పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పునరుద్ధరణ పనులను15 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న కిచెన్ షెడ్లు,ఇతర మరమ్మతు పనులు,మరుగుదొడ్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నెల రోజుల్లోగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని,పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం రామగుండం మండలంలోని అల్లూరు యూపీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న ఓపీ సేవలు,వైద్యుల అందుబాటు,రోగులకు అందుతున్న వైద్య సేవలు,ఎన్‌సీడీ స్క్రీనింగ్ తదితర అంశాలను పరిశీలించారు. అల్లూరు యూపీహెచ్‌సీలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ చాలా తక్కువగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకొని స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించారు. వైద్యులు నిర్ణీత సమయానికి విధులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం లక్ష్మీపురం నుంచి వీర్లపల్లి వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను పరిశీలించారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వివరించారు. రహదారి పనుల పురోగతిని పరిశీలించిన పనులను వేగవంతం చేసి మూడు నెలల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని,పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు,రహదారుల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్,డిప్యూటీ ఇంజనీర్ మారుతి,ఏఈ నరేష్,యూపీహెచ్‌సీ డా. దివేన,ఆర్‌అండ్‌బీ ఏఈ జావిద్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- హామీల అమలు వైఫల్యంపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ ఆందోళన

పెద్దపల్లి: సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో దాసరి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ నుంచి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ ఎండగట్టేలా 420 అడుగుల పొడవైన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,ఆరు గ్యారంటీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల వెలుగులోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలను మరింత చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత గులాబీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం ఇంకా అమలు చేయాల్సిన పథకాలు,ప్రజలకు చెల్లించాల్సిన బాకీల వివరాలన్నీ స్పష్టంగా ఉండేలా రూపొందించిన బాకీ కార్డులను ప్రతి ఇంటా పంపిణీ చేయాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు పార్టీ కార్యక్రమాలన్నింటినీ ఎంతో సమన్వయంతో,పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని,నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు సాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసే బలమైన ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్,మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్,మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,కౌన్సిలర్లు,వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదు

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ - కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని,అధికార మదంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న కాంగ్రెస్ పార్టీ గుండాగిరీకి త్వరలోనే చరమగీతం పాడుతామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ కార్యాలయాలు,నాయకులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా నిరసిస్తూ. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి,ఆ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు బీజేపీ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని,కార్యకర్తలపై దాడులను చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని, లేనియెడల రాష్ట్రంలో జరిగే పరిణామాలకు ఆ పార్టీయే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు తీగల

అశోక్ గౌడ్, కొల్లూరి స్వామి,మల్లెతుల అంజి యాదవ్, అందె శివ ప్రసాద్,దొడ్ల రాజయ్య,పెద్దల ఐలయ్య,కంచి శ్రీనివాస్,మేరుగు కనకయ్య, కూసుకుంట్ల మోహన్ రెడ్డి,బాలసాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

- రక్తదానం చేసిన జనసైనికులు

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను రాసూరి హరికృష్ణ నాయకత్వంలో కనుకుంట్ల శివ,ఈర్ల అజయ్,పేర్క నీరజ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో జనసైనికులు అత్యంత ఘనంగా,సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 25 మందికి పైగా జనసైనికులు,పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సమాజహిత కార్యక్రమాల ద్వారానే నాయకుల జన్మదిన వేడుకలు సార్థకత చెందుతాయని,ఆపత్కాలంలో ఉన్న రోగులకు ఈ రక్తం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆసుపత్రిలో ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కేంద్రంలోని జెండా కూడలి వద్ద జనసైనికులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ రాసూరి హరికృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాకుండా,భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి మరియు దేశవ్యాప్తంగా ప్రజలకు సేవ చేసే మహోన్నత భాగ్యాన్ని ఆ భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం పవన్

కళ్యాణ్ చేస్తున్న పోరాటాలకు జనసైనికులు ఎప్పుడూ అండగా ఉంటారని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు,జన సైనికుల పక్షాన పక్షాన పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో కనుకుంట్ల శివ,పేర్క నీరజ్,సిర్ర సాయి,కాంపెల్లి కుమారస్వామి,ఈర్ల అజయ్,జెట్టి సాగర్,కర్ర ఆంజనేయులు,వినయ్,కుంచం కుమార్, శ్రీపాల్,పరమేష్,సాయి,జయంత్,జంగా కుమార్ తోపాటు జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండపల్లి గ్రామంలో ఉరి వేసుకొని మృతి చెందిన వృద్ధుడు

- చిన్న కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ

ఎండపల్లి, సెప్టెంబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన మృతుడు బొంగని కిష్టయ్య గౌడ్ తండ్రి ఎల్లయ్య వయస్సు 79 సంవత్సరాలు అను అతనికి ముగ్గురు కొడుకులు ఇద్దరు కూతుర్లు గల సంతానం కాగా తన రెండవ కొడుకు అయినా బొంగాని సత్తయ్య గత కొన్ని రోజులకు క్రితం గ్రామం లో కొంతమంది దగ్గర అప్పులు చేసి ఎటో వెళ్లిపోయినాడు అప్పటి నుండి మృతుడు తన కొడుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలి అని బాధ పడుతూ మనస్థాపం చెంది బుధవారం రోజున మధ్యాహ్నం 1:00 గంటకు తన ఇంటి మెట్ల కు ఉన్న ఇనుప చువ్వకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని తన చిన్న కొడుకు బొంగాని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

అర్హత లేని వైద్యుడితో సేవలు

సూర్య హాస్పిటల్‌కు షోకాజ్ నోటీసు

మెట్‌పల్లిలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ముస్కు జైపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 2(ప్రజాకలం):

మెట్‌పల్లి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ ముస్కు జైపాల్ రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనల అమలు, వైద్యుల అర్హతలు, ఆసుపత్రుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్య హాస్పిటల్‌లో అర్హత లేని వైద్యుడు ఈఎన్‌టీ స్పెషలిస్ట్‌గా వైద్య సేవలు అందిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సంబంధిత వైద్యుల విద్యార్హతలు, వైద్య మండలి రిజిస్ట్రేషన్ వివరాలు, ఆసుపత్రి రికార్డులు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. తనిఖీలో ప్రాథమికంగా గుర్తించిన అంశాల ఆధారంగా సూర్య హాస్పిటల్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి యాజమాన్యం సమర్పించే వివరణను పరిశీలించిన అనంతరం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, ఇతర వర్తించే నిబంధనల ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్ఓ తెలిపారు. ఇతర ఆసుపత్రుల్లోనూ తనిఖీలు అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఆసుపత్రులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. నమోదిత, అర్హత కలిగిన వైద్యుల ద్వారానే వైద్య సేవలు అందించాలని ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ అర్హత లేని వ్యక్తులతో వైద్య సేవలు అందించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండంపల్లి పాఠశాలల విద్యార్థులకు బుక్స్, షూస్ పంపిణీ

మల్లాపూర్ సెప్టెంబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం లోని గుండం పెల్లి గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అలాగే ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం ఎల్. శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చంద్ర ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం

- టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాకలం) దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన మహోన్నత నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి చారిత్రాత్మక పథకాలను అమలు చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి వైఎస్సార్ అండగా నిలిచారని గుర్తుచేశారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ శ్రేణులు ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నానో యూరియా నానో డీఏపీ వినియోగం పై క్షేత్ర ప్రదర్శన

- ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, సెప్టెంబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ పథకం ద్వారా నానో యూరియా, నానో డీఏపీ వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు, క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ రైతులకు నానో ఎరువులు వాడడం వల్ల కలిగే ప్రయో జనాలను రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. నానో యూరియా నాను డీఐపి వాడడం వల్ల కలిగే ప్రయోజనాలు దిగు బడి పెరుగుదల సామర్థ్యం సాంప్రదాయ రసాయనిక ఎరువులతో పోలిస్తే నానో ఎరువులు 80% కంటే ఎక్కువ పోషణ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. దీనివల్ల మొక్కలకు పోషకాలు నేరుగా అంది పంట వేగంగా వృద్ధి చెంది దిగు బడి పెరుగుతుంది.

ఆర్థిక భారం తగ్గింపు నానో ఎరువుల వినియోగం వల్ల కొనుగోలు వ్యయం తగ్గడ మే కాకుండా రవాణా ఖర్చులు చాలా వరకు ఆదా అవుతాయి. భూసార పరిరక్షణ రసాయన ఎరువు లను మితిమీరి భూమిలో వేయడం వల్ల నేల గట్టిపడి జీవసారం కోల్పోతుంది. నానో ఎరువులను ఆకులపై పిచికారీ చేయడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ ఇవి భూగర్భ జలాలు విషపూరితం కాకుండా నివారిస్తాయి, వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయి. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణాధికారి సూత్రపు లావణ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరభేరి

- ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలపై కోరుట్లలో బీఆర్ఎస్ నిరసన.

- 420 అడుగుల హామీల ఫ్లెక్సీతో రోడ్ ప్రదర్శన

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజా కలం):ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్లలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ప్రతీకగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, కోరుట్ల బస్‌స్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ ప్రదర్శన నిర్వహించారు. భారీ ఫ్లెక్సీపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను ప్రదర్శిస్తూ, వాటిలో ఎన్ని అమలయ్యాయి, ఇంకా ఎన్ని హామీలు నెరవేరాల్సి ఉందనే అంశాలను ప్రజలకు తెలియజేసేలా ప్రదర్శన చేపట్టారు. భారీ ఫ్లెక్సీతో సాగిన రోడ్ ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున ప్రశ్నించేందుకే ఈ పోరాటం చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని వెల్లడించారు. ధర్నా అనంతరం నిర్వహించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ రోడ్ ప్రదర్శనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భూ రీసర్వేను వెంటనే రద్దు చేయాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట రాఘవపేట-నడికుడ రైతుల ధర్నా

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 2 (ప్రజాకలం): రాఘవపేట-నడికుడ గ్రామాల మధ్య చేపట్టిన భూ రీసర్వేను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇరు గ్రామాల రైతులు, గ్రామ వికాస కమిటీ (వీడీసీ) సభ్యులు బుధవారం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని, అక్రమంగా చేపడుతున్న భూ సర్వేను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాఘవపేట-నడికుడ గ్రామాల మధ్య ఉన్న గుడ్డనుగుల గుట్ట ప్రాంతంలోని రెవెన్యూ భూమిని ఏళ్లుగా ఇరు గ్రామాల ప్రజలు పశువుల మేతకు వినియోగించుకుంటున్నారని రైతులు తెలిపారు. అయితే కొద్ది సంవత్సరాల క్రితం నడికుడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు పట్టా ఉందని పేర్కొంటూ అక్కడ ఆయిల్‌పామ్ సాగు చేపట్టడాన్ని ఇరు గ్రామాల రైతులు వ్యతిరేకించారు. ఈ విషయంపై భూ సర్వే నిర్వహించవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్, మెట్‌పల్లి ఆర్డీవోలకు గతంలో వినతిపత్రాలు సమర్పించినట్లు రైతులు తెలిపారు. అయినప్పటికీ మంగళవారం ఆర్డీవో, తహసీల్దార్ సమక్షంలో సర్వే నిర్వహించడాన్ని వారు తప్పుబట్టారు. దీంతో బుధవారం ఆర్డీవో కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తక్షణమే భూ సర్వేను రద్దు చేసి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, నడికుడ సర్పంచ్ సమతా రాజన్న, ఉపసర్పంచ్ సెగంటి మారుతి, మల్లేశ్, లక్ష్మణ్, గంగ, నరసయ్య, పోతురాజు, రవి, దేవారెడ్డితో పాటు ఇరు గ్రామాల వీడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల రాకపోకల కష్టాలు తీర్చాలి

- ఆర్టీసీ అధికారులను కోరిన పెంచికల్‌పేట్ సర్పంచ్

పెద్దపల్లి,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి నుంచి గోదావరిఖని వైపు వెళ్లే ఆర్టీసీ బస్సును కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామం మీదుగా నడపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పెంచికల్‌పేట్ గ్రామం నుంచి ప్రతిరోజూ అనేక మంది ప్రజలు పెద్దపల్లి,గోదావరిఖని ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులు,వృద్ధులు,మహిళలు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం గ్రామం మీదుగా సరైన బస్సు సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి,పెద్దపల్లి-గోదావరిఖని బస్సును పెంచికల్‌పేట్ మీదుగా మళ్లించి త్వరలోనే తగిన బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గంజాయి వినియోగానికి బానిసైన

10 మంది యువకులకు పరీక్షలు

- పునరావాస కేంద్రానికి తరలింపు

మంచిర్యాల జిల్లా (సెప్టెంబర్ 2) ప్రజాకలం జిల్లా ప్రతినిధి

భీమారం: గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా భీమారం మండలంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి వినియోగానికి అలవాటు పడిన 10 మంది యువకులను గుర్తించి, వారికి గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి వినియోగించినట్లు నిర్ధారణ కావడంతో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, సెప్టెంబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలోని 11వ వార్డు సభ్యుడు షబ్బీర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిలో బుధవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, నల్ల రాజన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నందు మల్లయ్య, మల్లాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెయ్యి రోజుల్లో రూ.4.5 లక్షల కోట్ల అప్పు

కాంగ్రెస్ హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు..

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ

మంచిర్యాల జిల్లా. సెప్టెంబర్ 2 (ప్రజాకలం ప్రతినిధి)

చెన్నూర్, : కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెయ్యి రోజుల్లో రూ.4.5 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. బాల్క సుమన్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుంచి పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌక్ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 426 హామీలు, 13 డిక్లరేషన్లలో వెయ్యి రోజులు పూర్తయినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 8 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తామని బాల్క సుమన్ పేర్కొన్నారు.

వెల్గటూర్ లో తెలుగు "పద్య పఠన" పోటీలు

వెల్గటూర్, సెప్టెంబర్ 2, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు "పద్య పాఠనం" పై విద్యార్థులకు పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో పాటుగా మండలం లోని కుమ్మరిపల్లె గ్రామంలో గల కేజీబీవీ, ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలోవెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. సాత్విక సీనియర్ విభాగంలో ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతిని పొందగా, ద్వితీయ బహుమతి ఆదర్శ పాఠశాలకు సంబందించిన విద్యార్థి .వర్షిణికి లభించింది. జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి పైడిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి. రష్మితకు లభించగా, ద్వితీయ బహుమతి స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దీప్తి కి లభించింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్, వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా
- ఘనంగా దివంగత మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజాకలం : సంక్షేమ పాలనకు చెరగని సంతకంగా, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను బుధవారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల జీవితాల్లో స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరు పేదల గుండెల్లో వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో
- ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు
- ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నేతలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజా కలం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులలో అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు, నిరసనలకు బుధవారం నియోజకవర్గం లోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ఏం చేశారో అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు.. తమ పదేళ్ల పాలనలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో ట్యాంక్‌బండ్ నిర్మాణం, ఏటీసీ సెంటర్, యంగ్ ఇండియా స్కూల్, సీసీ రోడ్లు, మహిళా సంఘాల భవనాలు,గ్రామ పంచాయతీ భవనాలు, వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలుస్తూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందించడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. గాంధారి, తాడ్వాయి మండలాల్లో క్రీడా మైదానాలు, స్టేడియాల అభివృద్ధి, యువతకు క్రీడా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందన్నారు. లింగంపేట మండలంలోని నాగన్న బావిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, భవనాలు, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...
- ఫేజ్--2 బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజా కలం : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఫేజ్--2 బూత్ లెవల్ ఏజెంట్ల కు ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 283 మంది బూత్ లెవల్ ఏజెంట్లకు ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా, బూత్ స్థాయి బాధ్యతలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమగ్ర శిక్షణ అందించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, పీసీసీ నాయకులు యాదయ్య పాల్గొని బూత్ లెవల్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు. అలాగే ట్రైనర్ మల్లేష్ యాదవ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, 283 మంది బూతు లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

'సర్కారు మెడలు వంచి హామీలు అమలు చేయిస్తాం'

- ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎం రేవంత్ గద్దె దిగాలి
- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించారు
- మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజా కలం :

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా తో ప్రజలను వంచిందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగాపై పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట నాలుగు వందల ఇరవై ఫీట్ల భారీ బ్యానర్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, ఉద్యోగాలు, సాగునీటి రంగం కరెంటు నిరుద్యోగం యూరియా యాప్ ఇలా ప్రతి రంగంలో ప్రజలకు పెడుతున్న ఇబ్బందులను మోసాలను ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా సరే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయిస్తామని ఆయన అన్నారు.

అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట



మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నయవంచక పాలన కొనసాగుతుంద న్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడంతో పాటు వారిని దోచి ఢిల్లీ నేతలకు వంపిస్తున్నారన్నారు. తను కూర్చుని కాపాడుకునేందు కు ఢిల్లీకి డబ్బులు పంపడం వంటి ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను పేర్లు మారుస్తూ కొన్నింటిని రద్దు చేస్తూ తన ఇష్టానుసారంగా పాలిస్తున్నారని సీఎం రేవంత్ పై ధ్వజమెత్తారు. ఇక ఇటు నియోజకవర్గంలో సైతం పోలీసు రాజ్యం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై పోరాడే ప్రతిపక్ష నేతలను ఎక్కడికక్కడ ముందస్తు అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. త్వరలోనే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్న వయసు.. పెద్ద మనసు
ట్రాఫిక్ పోలీసులకు స్వెటర్లు పంపిణీ చేసిన చిన్నారి అద్విక

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబరు 02:

చిన్న వయసులోనే సమాజ సేవపై మక్కువ పెంచుకుని, తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది చిన్నారి కుమారి అద్విక. బుధవారం తన ఆరవ పుట్టినరోజు సందర్భంగా ఆమె మరోసారి తన సేవా భావాన్ని చాటుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచింది. తన కిడ్డీ బ్యాంకులో దాచుకున్న పొదుపు సొమ్ముతో నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కోసం 90 స్వెటర్లను కొనుగోలు చేసింది. ఈ స్వెటర్లను జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) పి. సాయి చైతన్యకు అందజేసి, పోలీసుల పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకుంది.

గతంలోనూ హెల్మెట్ల పంపిణీ..అద్విక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఇదే

మొదటిసారి కాదు. గత ఏడాది కూడా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా తన పొదుపు సొమ్ముతోనే 60 హెల్మెట్లను కొనుగోలు చేసి వాహనదారులకు పంపిణీ చేసింది. గుండారం శాస్త్రీయనగర్‌లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' సామాజిక అవగాహన కార్యక్రమంతో పాటు, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా నిర్వహించిన '2కే రన్'లో విజేతలుగా నిలిచిన వారికి ఈ హెల్మెట్లను అందజేసి అప్పట్లోనే అందరి ప్రశంసలు అందుకుంది.

చిన్న వయసులోనే అద్విక సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఇతరులకు స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమని సీపీ పి. సాయి చైతన్య కొనియాడారు. సమాజం పట్ల ఆమె చూపిస్తున్న ఈ సేవాభావాన్ని, బాధ్యతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చిన్నారి అద్వికను సీపీ ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించి, ఆశీర్వదించారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి
శాంతి కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02: గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు,గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన , సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు , పోలీస్

శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు , అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు , సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు , సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు , సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు , వదంతులను నమ్మవద్దని , ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా , సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు , గణేష్ మండపాల నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని , శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సార్వజనీక కమిటీ యొక్క సూచనల ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ యాదవ్, ఏ.సీ.పి ట్రాఫిక్ మస్తాన్ అలీ , నిజామాబాద్ టౌన్ సీ ఐ శ్రీనివాస్ రాజ్ , టౌన్ 1 ఎస్ హెచ్ ఓ రఘుపతి , 4 టౌన్ ఎస్.హెచ్. ఓ సతీష్ , నార్త్ సీ.ఐ శ్రీనివాస్ సౌత్ సీ ఐ సురేష్ , ఎస్సై లు మరియు సార్వజని గణేష్ మండలి సభ్యులు ,గణేష్ మండలి నిర్వాహకులు ,ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

42కేఎం మారథాన్ లో సత్తా చాటిన కౌన్సిలర్
- అభినందించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ప్రజా కలం : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరిగిన 42 కిలోమీటర్ల మారథాన్ లో కామారెడ్డి మున్సిపల్ 46వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మీనారాయణ జిల్లా తరపున పాల్గొని పథకం సాదించారు. ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, కామారెడ్డి డివిజనల్ పోలీస్ అధికారి మధుసూదన్ లను లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. మారథాన్ లో తాను సాదించిన పతకాన్ని ఆయన వారికి చూపించారు. అనంతరం వారు పథకం సాధించిన లక్ష్మీనారాయణను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

నాంపల్లి గూడ్స్‌షెడ్ హనుమాన్ ఆలయ నూతన పాలకవర్గం

హైదరాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి)

ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని నాంపల్లి గూడ్స్‌షెడ్‌లోని శ్రీ హనుమాన్ దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో నూతన పాలకవర్గ

సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా చల్లపల్లి శ్రీ రామచంద్రమూర్తి, సభ్యులుగా ప్రవీణ్ పిల్లే, పిల్లి గురుమూర్తి, కాటెపాగ అనిల్‌బాబు, కందికంటి సంధ్యారాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించేలా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని పేర్కొన్నారు.

తమకు పాలకవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్‌ఖాన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్, సహాయ కమిషనర్ కృష్ణలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ

మల్కాజిగిరి,సెప్టెంబర్02,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి గాంధీ పార్క్ లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ 17వ వర్ధంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీడి శ్రీనివాస్ గౌడ్ 3వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ గౌడ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్‌జిత్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు,ఆశా వర్కర్లకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ పరిశీలకుడు షమీర్ కౌశల్,మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్సార్ అందించిన సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, అభివృద్ధి కోసం జీడి శ్రీనివాస్ గౌడ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు, కార్మిక వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ కుమార్,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్, ప్రసాద్,సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్,ప్రవీణ్, సత్య మూర్తి,పీట్ల నాగరాజ్,శ్రీకాంత్,యూసుఫ్,రాఘవన్, లక్ష్మీ, బాబు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మహేందర్ గౌడ్,గౌస్ భాయ్,కొండా గౌడ్,రవీందర్ రెడ్డి,నగేష్ గౌడ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, సంజయ్,ఆశ,శారద,భూదేవి, ఇంద్ర, అసిమ్,రాజు,చారి అగోండా,కుమార్ గౌడ్,పార్థ సారథి,రవీందర్,వినయ్ నిరుగొండ,రాజేష్ లింగం,రామచందర్, వెంకన్న సిరిగిరీ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో కార్యకర్తకు అండగా మైనంపల్లి..

'నేనున్నా' అంటూ భరోసా

- కార్యకర్తకు ఆపదొస్తే.. నేనున్నానంటూ మైనంపల్లి
- కార్యకర్తకు గుండెపోటు.
- ప్రయాణం రద్దు చేసుకుని ఆసుపత్రికి మైనంపల్లి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి) :

ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.పార్టీ కార్యక్రమం ముగించుకుని నిజామాబాద్‌కు బయలుదేరిన ఆయనకు మార్గమధ్యలో పార్టీ నాయకుడు సాగర్ గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం తెలియడంతో వెంటనే తన ప్రయాణాన్ని రద్దు చేసుకుని ఆసుపత్రికి వెళ్లారు. మల్కాజిగిరి చౌరస్తాలో పార్టీ కార్యక్రమం ముగించుకుని మైనంపల్లి హనుమంతరావు నిజామాబాద్‌కు వెళ్తుండగా, మిలిటరీ డెయిరీ ఫారం సమీపంలో కొంతమంది పార్టీ నాయకులు కనిపించడంతో ఆయన కారు ఆపారు.ఈ సందర్భంగా పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా కాప్రా పరిధిలోని కానాజిగూడ చౌరస్తాలో కేక్ కట్ చేస్తుండగా సాగర్‌కు హఠాత్తుగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడని వారు తెలిపారు.వెంటనే సాగర్‌ను రష్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. విషయం తెలియగానే

మైనంపల్లి హనుమంతరావు తన కారును ఆసుపత్రి వైపు మళ్లించాలని సూచించారు.ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి అత్యవసర విభాగంలో సాగర్‌కు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు.అప్పటికే ఆయన కుమారుడు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో రెండు గంటలుగా ఆయన కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, సాగర్‌కు చికిత్స పూర్తయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉండాలని మైనంపల్లి నిర్ణయించుకున్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి సాగర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని, ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉందని చెప్పిన తర్వాతే ఆయన అక్కడి నుంచి బయలుదేరారు. అంతేకాకుండా సాగర్ కుటుంబం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవద్దని, ఆసుపత్రి బిల్లు మొత్తం తానే చెల్లిస్తానని ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు.సాగర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అనంతరం తన ప్రయాణాన్ని కొనసాగించారు.

కార్యకర్తలకు ఆపద వచ్చినప్పుడు వెంటనే స్పందించి అండగా నిలిచే నాయకత్వం అవసరమని, పార్టీ కార్యకర్తలతో పాటు వారి కుటుంబాలను కూడా సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

మల్కాజ్గిరి బీఆర్ఎస్ నాయకులు జక్కుల కిరణ్‌కుమార్‌పై

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ.. అత్యాచార కేసు

మల్కాజిగిరి,సెప్టెంబర్02(ప్రజా కలం ప్రతినిధి)

బీఆర్ఎస్ నాయకుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే అనుచరుడు జక్కుల కిరణ్‌కుమార్ ముదిరాజ్‌పై నేరేడ్మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్యాచారం, దాడి, బెదిరింపులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది.

బాధితురాలు ఫిర్యాదు ప్రకారం.. కిరణ్‌కుమార్ తనకు పెళ్లయిన విషయాన్ని దాచిపెట్టి తనతో సన్నిహితంగా మెలిగాడని మహిళ ఆరోపించారు. వ్యాపారంలో భాగస్వామ్యం కోసం తాను సుమారు రూ.30 లక్షలు సమకూర్చినట్లు తెలిపారు. అనంతరం తనపై, తన 10 ఏళ్ల కుమారుడిపై దాడి చేశారని, కులం పేరుతో దూషించి అవమానించారని ఆరోపించారు. తన ఫొటోలను మార్ఫింగ్ చేసి పరువు తీసే ప్రయత్నం చేశారని, హైదరాబాద్ విడిచి వెళ్లేందుకు రూ.3 లక్షలు ఇస్తామని, లేకపోతే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కిరణ్‌కుమార్ తనను హత్య చేసేందుకు రూ.10 లక్షలు ఖర్చు చేయడానికైనా సిద్ధమని బెదిరించినట్లు ఆరోపించారు.

మహిళ ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీసులు క్రైమ్ నంబర్ 751/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీఐపీ సెక్షన్లు 69, 74, 79, 115(2), 351(2)తో పాటు SC/ST (POA) Act-2015లోని సెక్షన్ 3(2)(ఙ) కింద కేసు నమోదు చేసినట్లు నేరేడ్మెట్ పోలీసులు తెలిపారు. ఈ విషయం మల్కాజిగిరి ప్రచార మాధ్యమాలలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అనుచరుడి పై కేసు నమోదు అనే విషయం చెక్కర్లు కొడుతుంది.

నకిలీ భారతీయ కరెన్సీ ముఠా గుట్టురట్టు

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- రూ. 2,91,100/- విలువైన నకిలీ నోట్లు, ఇతర సామగ్రి స్వాధీనం
- శంషాబాద్ జోన్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. కృష్ణ మోహన్
- బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ ఐ మన్సూర్ అలీ

మహేశ్వరం, శంషాబాద్,సెప్టెంబర్ 02,(ప్రజా కలం) హైదరాబాద్ నగరంలో నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను ముద్రిస్తూ, చలామణి చేస్తున్న ముఠాను కమిషనర్ టాస్క్ ఫోర్స్, శంషాబాద్ జోన్ బృందం, బాలాపూర్ పోలీసులతో కలిసి పట్టుకుంది. ఈ ముఠా నుండి మొత్తం రూ. 2,91,100/- విలువైన నకిలీ నోట్లు, నోట్ల ముద్రణకు ఉపయోగించే పరికరాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు:

1. రావత్ రాము మహమ్మద్ తండ్రి రావత్ బిచ్యా, వయసు 36 సం లుజొమాటో డెలివరీ బాయ్, నివాసం: చింతల తండా, వడ్డిపట్ల,2. రావత్ మోతీలాల్ తండ్రి రావత్ నందా నాయక్, వయసు 35 సం లు, వృత్తి: ర్యాపిడో డ్రైవర్, చింతల తండా, వడ్డిపట్ల,
3. రావత్ గాంధీ తండ్రి రావత్ రమేష్, వయసు 19 సం లు, ఆటో డ్రైవర్, నివాసం: చింతల తండా, వడ్డిపట్ల,
4. సుధీర్ జాన్ చెలా వంశీ, నాగోల్, బండ్లగూడ (పరారీలో ఉన్నాడు)

స్వాధీనం చేసుకున్న సొత్తు:

1. జిరాక్స్ కోసం ఉపయోగించే అసలు 500 రూపాయల నోట్లు - 04
2. జిరాక్స్ కోసం ఉపయోగించే అసలు 100 రూపాయల నోట్లు - 04
3. మొత్తం రూ. 2,91,100/- నకిలీ కరెన్సీ (437 - 500 రూపాయల నోట్లు, 648 - 100 రూపాయల నోట్లు, 39 - 200 రూపాయల నోట్లు)
4. చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నకిలీ 500 నోట్ల కట్టలు
5. ఎపిసోన్ కలర్ ప్రింటర్ (ఎ6460 మోడల్)
6. ఎపిసోన్ కలర్ ఇమేజ్ స్కానర్
7. జెబ్రానిక్స్ లామినేటర్
8. పేపర్ కట్టర్ టూల్ బాక్స్
9. లిక్విడ్ కలర్స్ (స్కై బ్లూ, ఆరెంజ్, ఆలివ్ గ్రీన్, బ్రౌన్, పింక్, వయొలెట్)
10. ఆకుపచ్చ రంగు ర్యాపింగ్ కవర్లు
11. తెల్ల కాగితం కట్టలు - 2
12. గాంధీ బొమ్మ ముద్రించిన బాండ్ పేపర్లు - 03
13. వాటర్ మార్క్ పేపర్ పై ముద్రించిన గాంధీ బొమ్మ పేపర్లు - 09
14. ఐరన్ స్కేల్, గ్లాసు
15. ఆకుపచ్చ రంగు ర్యాపింగ్ కుట్టిన పేపర్లు - 5
16. స్మార్ట్ ఫోన్లు - 03
17. బైక్ బేరింగ్ నం. టి జి 07 బి ఈ 9434

నిందితుడు రావత్ రాము ఏ మహమ్మద్ పూర్వ నేర చరిత్ర:

క్రైమ్ నెంబర్ 07/2022 యూ / సెక్షన్ 498 (ఏ) ఐపీసీ సెక్షన్ 3,4 శీట డీపీ యాక్ట్ , నల్గొండ ఉమెన్ పి ఎస్

నేరం జరిగిన తీరు:ప్రధాన నిందితుడైన రావత్ రాము ఏ మహమ్మద్ (36 సం,లు) ర్యాపిడోలో ఆటో రైడర్ గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య శైలజ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా భార్య అతన్ని విడిచి మిర్యాలగూడలో వేరుగా నివసిస్తోంది. ఆదాయం సరిపోకపోవడంతో అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఆ క్రమంలో బంధువైన రావత్ మోతీలాల్ తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు చూసి నకిలీ కరెన్సీ తయారీ, చలామణీ విధానాన్ని నేర్చుకున్నారు.యూట్యూబ్ లో నకిలీ నోట్ల తయారీకి సంబంధించిన వీడియోలో కనిపించిన ఫోన్ నంబర్ కు మోతీలాల్ కాల్ చేయగా, అవతలి వ్యక్తి ఎప్సన్ కలర్ ప్రింటర్, స్కానర్, బాండ్ పేపర్లు, ఇతర సామగ్రి కొనుగోలు చేయాలని చెప్పాడు. దాని ప్రకారం వీరంతా కలిసి ప్రింటర్, ఇతర సామగ్రిని కొనుగోలు చేసి నకిలీ నోట్లను తయారు చేశారు. అసలు నోట్ల మాదిరిగానే వాటర్ మార్క్ ను కూడా సృష్టించారు. ఈ నోట్లను రాత్రి సమయాల్లో వైన్ షాపులు, కూరగాయల మార్కెట్లలో చిన్న మొత్తాల్లో చలామణి చేస్తున్నారు. రాము మేనల్లుడైన రావత్ గాంధీ ద్వారా మార్కెట్ లోకి నోట్లను చలామణి చేసే ప్రయత్నం చేశారు.

పక్కా సమాచారం మేరకు కమిషనర్ టాస్క్ ఫోర్స్, శంషాబాద్ జోన్ బృందం, బాలాపూర్ పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని రూ. 2,91,100/- విలువైన నకిలీ నోట్లు, ముద్రణ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ నిమిత్తం బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు. ఈ దాడిలో శంషాబాద్ జోన్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. కృష్ణ మోహన్, బాలాపూర్ ఇన్స్పెక్టర్ శ్రీ సుధాకర్, ఎస్ ఐ కె. మన్సూర్ అలీ, శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, బాలాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ప్రకటన

"అసలు ఎలక్ట్రికల్ వైర్‌మ్యాన్ లైసెన్స్ పోగొట్టుకోవడం గురించి"

నేను గుండె బాల్ రాజ్ (ఆధార్ నం. 345996987743), తండ్రి గుండె మల్లయ్య, వయస్సు సుమారు 45 ఏళ్లు, నివాసం: పోచారం గ్రామం, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ - 500088. నేను గత 45 ఏళ్లుగా పైన పేర్కొన్న చిరునామాలో నివసిస్తున్నాను.

17 ఆగస్టు 2026న అన్నోజిగూడ నుండి పోచారానికి ప్రయాణిస్తుండగా, నా అసలు ఎలక్ట్రికల్ వైర్‌మ్యాన్ లైసెన్స్ (పర్మిట్ నంబర్: 201520) పోగొట్టుకున్నాను. సంబంధిత అధికారులకు సమర్పించడానికి వీలుగా, ఆ లైసెన్స్‌ను గుర్తించాలని లేదా నాకు తిరిగి జారీ చేయాలని సంబంధిత శాఖను కోరుతున్నాను.

డి.ఎస్. జగన్‌కు అభినందనలు

హైదరాబాద్, సెప్టెంబరు 2 (ప్రజా కలం): సమాచార, పౌర సంబంధాల శాఖలో అదనపు సంచాలకుడిగా (Additional Director) పదోన్నతి పొందిన డి.ఎస్. జగన్‌ను బుధవారం ప్రజాకలం ఎడిటర్ అండ్ పబ్లిషర్ కలకొండ రామకృష్ణ, గ్రేట్ తెలంగాణ ఎడిటర్ అండ్ పబ్లిషర్ సి. దస్తయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన మరింత సమర్థవంతంగా పనిచేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

అక్రమ పశువుల తరలింపునకు చెక్

ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో పోలీసుల తనిఖీలు.. ముగ్గురికి రిమాండ్

ఇరుకైన స్థితిలో నాలుగు ఆవుల తరలింపు.. వాహనం స్వాధీనం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 (ప్రజా కలం ప్రతినిధి)

పశువుల అక్రమ రవాణాపై సిర్పూర్(టి) పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో పోలీను సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రధాన రహదారులు, కీలక కూడళ్ల వద్ద వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద ఆగస్టు 31న నిర్వహించిన తనిఖీల్లో నాలుగు ఆవులను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.

తనిఖీల్లో బయటపడిన వ్యవహారం

వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఏపీ 37 బీఎం 8844 నంబరు గల మహీంద్రా ఎక్స్ వైఎల్ఓ ఈ4 వాహనం వచ్చింది. వాహనాన్ని ఆపిన పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో నాలుగు ఆవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఆవులను ఇరుకైన స్థితిలో ఉంచినట్లు గుర్తించిన పోలీసులు మరింత పరిశీలించారు. సరైన ఆహారం, తాగునీరు అందించకుండా వాటిని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వాహనాన్ని అదుపులోకి తీసుకుని, అందులో ఉన్న నాలుగు ఆవులను స్వాధీనం చేసుకున్నారు. ఆవులకు సౌకర్యాలు లేకుండా రవాణా

వశువులను తరలించే సమయంలో వాటి సంరక్షణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. అయితే ఈ ఘటనలో ఆవులను ఇరుకైన స్థితిలో ఉంచి తరలిస్తున్నట్లు పోలీసుల తనిఖీల్లో గుర్తించారు. దీంతో సంబంధిత వ్యక్తుల ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. అక్రమ తరలింపునకు ఉపయోగించిన మహీంద్రా ఎక్స్ వైఎల్ఓ ఈ4 వాహనం ఏపీ 37 బీఎం 8844ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు ఆవులను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ముగ్గురు అరెస్ట్

ఈ వ్యవహారానికి సంబంధించి మహమ్మద్ కైఫ్ (ఏ1), అబ్దుల్ కరీం ఖురేషి (ఏ2), ఖాజా యాకూబుద్దీన్ (ఏ3)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పశువులను ఎక్కడి నుంచి తరలిస్తున్నారు.. ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. తరలింపునకు సంబంధించిన ఇతర వివరాలపై పోలీసులు విచారణ చేపట్టారు. పట్టుబడిన నిందితుల నుంచి అవసరమైన వివరాలను సేకరించిన అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.

కోర్టు రిమాండ్

పోలీసులు హాజరుపరిచిన ముగ్గురు నిందితులకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. దీంతో వారిని రిమాండ్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న నాలుగు ఆవులను నిబంధనల ప్రకారం సంరక్షణకు అప్పగించే చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పర్యవేక్షణలో పటిష్ఠ తనిఖీలు

సిర్పూర్(టి) పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్ఐ సాగర్ పర్యవేక్షణలో తనిఖీలను పటిష్ఠం చేశారు.

ముఖ్యంగా ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహనాలను పరిశీలించడంతో పాటు అనుమానాస్పదంగా కనిపించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వాహన తనిఖీల సమయంలో అనుమానం వచ్చిన సందర్భాల్లో పూర్తిస్థాయిలో పరిశీలించి నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నిరంతర నిఘా కొనసాగుతోంది.

అక్రమ రవాణాను ఉపేక్షించం

పశువులను నిబంధనలకు విరుద్ధంగా తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్ఐ సాగర్ తెలిపారు. పశువులను ఇరుకైన పరిస్థితుల్లో ఉంచడం, సరైన ఆహారం, నీరు లేకుండా రవాణా చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పోలీసుల తనిఖీలను తప్పించుకునేలా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కూడా నిఘా కొనసాగుతుందని తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన మార్గాల్లో తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ప్రజల సహకారం అవసరం

పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ సాగర్ సూచించారు. ప్రజల నుంచి అందే సమాచారంతో అక్రమ రవాణాను మరింత సమర్థంగా అడ్డుకోవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

తదుపరి దర్యాప్తు

వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్డు వద్ద నాలుగు ఆవులు పట్టుబడిన ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుల కదలికలు, పశువుల తరలింపు వెనుక ఉన్న పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు. కేసుకు సంబంధించిన తదుపరి చర్యలు దర్యాప్తు ఆధారంగా ఉంటాయని ఎస్ఐ సాగర్ తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కు ఘన నివాళి

వైయస్సార్ చిరస్మరణీయులు

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ :02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

దివంగత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ లో బుధవారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజాహితం కోరుతూ ఆరు గ్యారంటీలు పకడ్బందీగా అమలు చేయగా, సాహసోపేత,చారిత్రాత్మక నిర్ణయాలతో ఆయన ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.ముఖ్యంగా రూ రెండు లక్షల పంట రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,పెట్టుబడి సహాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్,రేషన్ కార్డుల పంపిణీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,నూతనంగా నోటిఫికేషన్ల ప్రకటన,మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు,వడ్డీ రాయితీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ తదితర వర్తింపజేస్తున్నట్లు చెప్పారు.అలాగే నూతనంగా సకల వసతులతో పాఠశాలల ఏర్పాటు,పెన్షన్ల మంజూరి చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,కాంగ్రెస్ కౌన్సిలర్లు, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండల్ రెడ్డి,మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్,మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సమీర్,నేతలు మొనగారి రాజు,నక్క రాములు గౌడ్,గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్,గాడిపల్లి శ్రీనివాస్,సారిక శ్రీనివాస్ రెడ్డి,చిట్కుల శివారెడ్డి,షరీఫ్, రామరాజు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

బాకీ కార్డుల'తో బీఆర్ఎస్ నిరసన

గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్:02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి) ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం గజ్వేల్ పట్టణంలో 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఇంద్ర పార్క్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి దుకాణదారులు,చిరు వ్యాపారులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వ్యాపారులు, బస్టాండ్ ప్రయాణికులకు 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను వెంటనే

అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా,వరికి బోనస్, మహిళలకు నెలకు రూ.2,500,నిరుద్యోగ భృతి, రైతు కూలీలకు ఆర్థిక సాయం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాల కల్పన తదితర హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని విస్మరిస్తోం దని ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించాలని,గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వంటేరు ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబరు 02.

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఈచర్ వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ టీం--5 అధికారులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా శామీర్‌పేట మండలంలో ఉదయం 5 గంటల సమయంలో వాహనాన్ని గుర్తించిన అధికారులు వెంబడించి రాయపోల్ మండలం రామారం గ్రామంలోని మహాలక్ష్మి రైస్‌మిల్ వద్ద అడ్డుకున్నారు. వాహనం TS-05-UC-5599ను తనిఖీ చేయగా సుమారు 120 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం రైస్‌మిల్లులో తనిఖీలు నిర్వహించగా మరో 280 క్వింటాళ్ల వరకు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. దీంతో వాహనంలోని బియ్యంతో కలిపి మొత్తం సుమారు 400 క్వింటాళ్ల రేషన్ బియ్యం వెలుగులోకి వచ్చింది.

పీడీఎస్ బియ్యంతో పట్టుబడిన వాహన డ్రైవర్ మాలోత్ శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు, మిల్లు యజమాని బచ్చు నాగరాజును విచారించారు. అనంతరం వాహనం, బియ్యం, డ్రైవర్‌ను స్థానిక పోలీసులకు అప్పగించారు. సంబంధిత పౌరసరఫరాల అధికారులకు సమాచారం అందించి పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు.

ఇదే మిల్లులో గతంలోనూ..

రామారం గ్రామంలోని ఇదే మహాలక్ష్మి రైస్‌మిల్లులో గత జూలైలోనూ పౌరసరఫరాల శాఖ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు భారీగా రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు సమాచారం. తాజాగా మరోసారి అదే మిల్లులో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

బడంగ్ పేట్ సర్కిల్ లో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి

ముఖ్య అతిథులుగా మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమేటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా కలం)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం బడంగ్ పేట్ సర్కిల్, 61వ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.బడంగ్ పేట్ డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకత్వంతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాయకులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమేటి అమరేందర్ రెడ్డి,నాదర్ గుల్ డివిజన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద బావి సమరసింహా రెడ్డి హాజరయ్యారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు వైఎస్సార్ అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు బాలకృష్ణ, విజయ్, నాయన చారి, మహిళా నాయకురాలు అరుణ్ జ్యోతి, లక్ష్మి శెట్టి మనోహర్, శివ, భార్గవ్, సాయికుమార్, రామిడి దిలీప్ రెడ్డి, వంశీ, సంతోష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్టు బాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

గజ్వేల్:02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

టీ న్యూస్ జర్నలిస్టు బాబు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి బాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి మనోధైర్యం కల్పించారు. మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం,లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి, బయ్యారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,దిలాల్ పూర్ మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డి తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు

- స్వామివారికి పంచామృత అభిషేకాలు

గజ్వేల్:02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం శ్రావణమాసం పూజలు వైభవంగా నిర్వహించారు,ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల కృష్ణమూర్తి ప్రమీల దంపతులు,పద్మశాలి సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ స్వరూప భాగ్యలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు

తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ గురుస్వామి,సిద్దిపేట జిల్లా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ అందరికీ అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ శ్రావణమాసం సందర్భంగా ప్రతిరోజు దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు,అలాగే అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి,స్వామివారి అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డ్ కౌన్సిలర్ మన్నె రూపా వెంకటేష్,అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ,కోశాధికారి నారాయణరెడ్డి,మర్యాల శ్రీనివాస్,దుర్గం స్వామి,సిద్ధి రామచంద్రం,కైలాస ప్రశాంత్, దేవానంద్, డెంటల్ శ్రీనివాస్,దీపక్ విక్రాంత్,గందె సంతోష్,అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్‌లో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కేవీబీ ఫౌండేషన్ చైర్మన్, జనసేన నాయకుడు కమ్మరి శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు

గజ్వేల్:02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.కేవీబీ ఫౌండేషన్ చైర్మన్,జనసేన నాయకుడు కమ్మరి శ్రీను ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.పవన్ కళ్యాణ్

జన్మదినం సందర్భంగా ఉదయం గజ్వేల్ పట్టణంలోని మహాంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు,వైద్య సిబ్బందికి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్మరి శ్రీను మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన నాయకులు,కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో గజ్వేల్ గడ్డపై కూడా జనసేన జెండాను రెపరెపలాడిస్తామని కమ్మరి శ్రీను ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

వైఎస్సార్ చేసిన ప్రజాసేవలు మరువలేనివి

- కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ తప్పెట శంకర్

- వంటిమామిడిలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల నివాళులు

గజ్వేల్ 02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ తప్పెట శంకర్ అన్నారు.బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ తూర్పింటి రాజు ఆధ్వర్యంలో వంటిమామిడి గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి జిల్లా చైర్మన్ తప్పెట శంకర్‌తో కలిసి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తప్పెట శంకర్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేసి వేలాది కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. పేదలు, రైతులు,విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, జిల్లా వైస్ చైర్మన్ నరహరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సితార మహంకాళి,వర్గల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయి,మర్కుక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, కొండు నరసింహులు, రజక సంఘం మండల అధ్యక్షుడు కనకరాజు,నందకుమార్, నాగరాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గడికోట మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు

- భక్తి పారవశ్యంలో మహేశ్వరం అమ్మవారికి బోనాలతో మహిళల మొక్కులు

- పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు

- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మహేశ్వరం ప్రజాప్రతినిధులు

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలోని పురాతన గడికోట మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. సర్పంచ్ మునగపాటి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువతులు తలపై బోనాల కలశాలను ఎత్తుకొని, పసుపు, కుంకుమలతో, సంప్రదాయ బద్ధంగా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాల నడుమ జరిగిన ఊరేగింపు ఆకట్టుకుంది. భక్తుల జై మైసమ్మ నినాదాలతో గడికోట పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ... వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని, ప్రతి ఏటా ఈ బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్ గౌడ్, ఉప సర్పంచ్ జోర్ల రమేష్, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, కాకి ఈశ్వర్, పోల్కం బాలయ్య, మహేందర్ ముదిరాజ్ తో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల కోసం ఎమ్మెల్యే గళం!

పెండింగ్ స్కాలర్‌షిప్‌లపై సర్కారుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హెచ్చరిక!..

పటాన్‌చేరు, సెప్టెంబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై అవసరమైతే శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

ఉపకార వేతనాలు,ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

బకాయిల విడుదలకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, సమస్యను శాసనసభలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు అశోక్, మేరాజ్ ఖాన్, చెన్నారెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు..

420 హామీలపై బీఆర్ఎస్ సమరభేరి!

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 2 (ప్రజా కలం) ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన ఏడు రోజుల పోరుబాట పటాన్‌చెరులో ప్రారంభమైంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంజీ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, ప్రజలకు బకాయి హామీల కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలును విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు 22ఏ నిషేధిత జాబితాలో వివాదం లేని భూములను చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. 22ఏ భూముల సమస్యను అసెంబ్లీలో ప్రధానంగా లేవనెత్తి

బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.ప్రతి గ్రామం, వార్డు, డివిజన్‌లో పోరుబాటను విస్తృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా కలం)

రాబోయే బాలాపూర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ అధికారులతో పాటు పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు, బారికేడింగ్ తదితర తదితర అవసరమైన ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించడం జరిగింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి ఉత్సవాలు ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది.

పోరండ్లలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ పోరండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోడీ శేఖర్

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని పోరండ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీల ఇంఛార్జ్ కృష్ణ

ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ పోరండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోడీ శేఖర్, అధికార ప్రతినిధిగా మోడీ చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా మోడీ సురేందర్, మోడీ మహేశ్, మోడీ సుధాకర్, కోశాధికారిగా మోడీ మహిపాల్ ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా మోడీ నవీన్, మోడీ రాము, మోడీ నరేష్, సహాయ కార్యదర్శులుగా పెంజర్ల యాదయ్య, పెంజర్ల సిద్దు, మోడీ మహిపాల్, మోడీ మధుకర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇంఛార్జ్ కృష్ణ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాదిగల హక్కులు, ఆశయాల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.సమాజంలో విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక రంగాల్లో మాదిగలు మరింత అభివృద్ధి సాధించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అన్నారు.ఐక్యతతో ముందుకు సాగితేనే జాతి అభివృద్ధి సాధ్యమవుతుందని, నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేసి ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

గజ్వేల్లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

గజ్వేల్ :02 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణంలో జనసేన నాయకులు,పవన్ కళ్యాణ్ అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.మొదట గజ్వేల్ పట్టణంలోని కేసరి హనుమాన్ దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరుతో ప్రత్యేక అర్చనలు,పూజలు నిర్వహించారు.అనంతరం ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.గజ్వేల్‌లోని మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, గర్భిణులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు,పవన్ కళ్యాణ్ అభిమానులు మాట్లాడుతూ.పవన్ కళ్యాణ్‌కు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని అన్నారు. ప్రజాసేవలో భాగంగా తెలంగాణలోనూ పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇటీవల వరంగల్‌లో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్‌ను పవన్ కళ్యాణ్ పరామర్శించారని,అయితే దురదృష్టవశాత్తు నిరంజన్ మృతి చెందారని గుర్తుచేశారు.అలాగే పవన్ కళ్యాణ్ ఇష్టదైవమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.35 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా తెలంగాణ ప్రాంతంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ మరింత ఉన్నత పదవులు అధిరోహించి,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని,రాబోయే రోజుల్లో గజ్వేల్ గడ్డపై కూడా జనసేన జెండాను రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,పవన్ కళ్యాణ్ అభిమానులు జంగం సుధాకర్ ముదిరాజ్,కాశమైన సందీప్ కుమార్ ముదిరాజ్,అరిగే ప్రవీణ్,వంశీ,విజయ్, గణేష్,రాజేష్,డ్యాగ ప్రవీణ్,శ్రీకాంత్, కరుణాకర్,సుధాకర్,మనోహర్, స్వామి,సురేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

మందమల్లమ్మ చౌరస్తాలో ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి

-మందమల్లమ్మ చౌరస్తాలోని వైఎస్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన -మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 02,(ప్రజా కలం)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ లో ఘన నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మందమల్లమ్మ చౌరస్తాలోని వైఎస్ఆర్ విగ్రహానికి మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సిద్దాల దశరథ, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, మీర్పేట్ మాజీ సర్పంచ్ పాండు గౌడ్, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షులు సిద్దాల శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ శేఖర్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు పరశురాం, వెంకటేష్, సీనియర్ నాయకులు కుమార్, సైదులు యాదవ్, మురళీ గౌడ్, రాజేందర్, రవీందర్, ఆర్యవైశ్య రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మనోహర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిద్దేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగిన.. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలన!

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు అమలు
- యువతకు ప్రాధాన్యత ఇస్తూ 70 వేలకు పైగా ఉద్యోగాల కల్పన
- రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన
- రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు
- విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 02(ప్రజా కలం) :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె సంగారెడ్డిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. మరో రెండేళ్లలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యత చేపట్టిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారన్నారు. మహిళలను కోటేశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కాకుండా మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పెట్రోల్ బంకుల నిర్వహణ, పావలా వడ్డీ రుణాలు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నారని తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలకు ఆహార భద్రత కల్పించిందని ఆమె తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యాయని చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని నిరుపేదల కలను సాకారం చేస్తున్నామని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పేద కుటుంబాలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యారంగంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. వైద్య సహాయం కోసం గత ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఎల్ఓసీ అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ఎన్నికల హామీలుగా కాకుండా... బాధ్యతగా భావించి అమలు చేస్తోందని ఆమె అన్నారు. రానున్న రెండేళ్లలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆర్. కిరణ్ గౌడ్, సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్

మహేశ్వరం, సెప్టెంబర్ 02 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నేత వైఎస్ఆర్ అని కొనియాడారు.

2009 సెప్టెంబర్ 2న అకాల మరణం చెంది నేటికి 17 సంవత్సరాలు గడిచినా, ప్రజల గుండెల్లో ఆయనకు ఉన్న అభిమానం చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవ చేసిన మహా నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, ఉప్పగూడ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే భిక్షపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గారి లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం మండల మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, మండల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పుల రాజు, క్రిస్టియన్ మైనారిటీ మండల చైర్మన్ బుననగారి స్వామి, మండల ఉపాధ్యక్షులు బాట రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు స్వర్ణగంటి ఆకాష్, సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు మోదిని విజయ్ కుమార్, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిక్కిరి శ్రీకాంత్, ముచ్చింతల శ్రీను కురుమ, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గుర్రం భిక్షపతి, అల్లే శివకుమార్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసనతో దద్దరిల్లిన బాలాపూర్

ప్రజలకు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
బాలాపూర్ చౌరస్తాలో లో బీఆర్ఎస్ నేతల భారీ నిరసన ర్యాలీ
ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్‌లో చౌరస్తాలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి బాలాపూర్ మండల కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా పట్లోళ్ల యువ నాయకులు కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ఏకంగా 420 హామీలు ఇచ్చారు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా సరిగ్గా నెరవేర్చలేదు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు నేడు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రజల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకోవడం మాత్రమే కాకుండా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు మా ఉద్యమ పోరాటం ఆగదు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుంది" అని కౌశిక్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీపడదని, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువస్తామని నాయకులు తెలిపారు.

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు.. ఏమయ్యాయి?

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆందోళన
-సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా.. 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ

సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 02 (ప్రజా కలం):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఆరు హామీల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఈ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ..

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు గుర్తు చేశారు.

ప్రజల మధ్యకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు'

ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రజలకు, ఆటోల్లో వెళ్తున్న ప్రయాణికులకు, ఇతర వాహనదారులకు, పాదచారులకు కార్డులను అందజేస్తూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.

"హామీలు ఇచ్చారు.. ఓట్లు అడిగారు.. అధికారంలోకి వచ్చారు.. కానీ హామీలు మాత్రం అమలు చేయలేదు" అంటూ ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్ పాలనపై చింత ప్రభాకర్ ఫైర్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఆశలు కల్పించి, ఆరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు హామీ ఇచ్చిన పథకాలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలు, కార్మికులు ఇలా ఏ వర్గానికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని అన్నారు.

"ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరు"

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరని చింత ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని విమర్శించారు. రైతులు తమ సమస్యల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని, యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తోందని, మహిళలు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.

"13 డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేశారు"

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణకు వచ్చి వివిధ డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని చింత ప్రభాకర్ విమర్శించారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. సామాజిక న్యాయం, సంక్షేమం పేరుతో ప్రజలను ఆకర్షించి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను మరిచారని మండిపడ్డారు.

"కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష"

తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సాగునీరు, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చింత ప్రభాకర్ అన్నారు.

"తెలంగాణకు మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరం. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష" అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ రాజీ పడబోదని, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోకపోతే వారం రోజుల కార్యక్రమాలను మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో మరింత విస్తృతంగా నిరసనలు చేపడతామని తెలిపారు.

"ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ ఉంటుంది.. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుంది" అని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, హకీమ్, డాక్టర్ శ్రీహరి, సునీల్, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, చింత సాయినాథ్ , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,చక్రపాణి, విఠల్, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, చింత గోపాల్ , శ్రవణ్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాజిగిరి లో నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి,సెప్టెంబర్02 (ప్రజా కలం ప్రతినిధి) మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు బుధవారం వినాయక్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు గుత్తి రామచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరుశురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి నందికంటి శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, అంజయ్య, ఎంఆర్ శ్రీనివాస్ యాదవ్, కృష్ణమూర్తి గౌడ్,ఫరీద్, శేఖర్ గౌడ్, సాయి ముదిరాజ్, పేపర్ శీను, ఉమేష్,రంజిత్, సాయిరాం,వెంకటేష్ చారి,సాయి,స్వామి, లక్ష్మి,అరుంధతి, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరుడి చెంత ప్రముఖుల పూజలు

వేములవాడ, సెప్టెంబరు 02 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ శ్రీ

భీమేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ సీహెచ్ హనుమంతరావు, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భీమేశ్వర స్వామి, గాయత్రీమాత, ఆంజనేయ స్వామివార్లకు పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. అంతకుముందు దేవాదాయ శాఖ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, సీఎం ఓఎస్డీకి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

మహేశ్వరంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

- అమ్మవారికి బోనాలతో తరలివచ్చిన మహిళలు

- ఆలయంలో భక్తుల కోలాహలం

- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతి నిధులు

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు సోమవారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను పురస్కరించుకుని

మహేశ్వరం పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే మహిళలు పసుపు, కుంకుమ, పూలు, కొత్త చీరలతో అలంకరించిన బంగారు బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, పోతురాజుల నృత్యాలు, కోలాటాల నడుమ భక్తి పారవశ్యంతో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, పూల అలంకరణలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాలైన మన్సాన్‌పల్లి, తుక్కుగూడ, నాగారం, సర్దార్‌నగర్‌తో పాటు మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోర్ల రమేష్, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య, మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్,కాకి ఈశ్వర్, పోల్కం బాలయ్య, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజుల పాలన.. వెయ్యి మోసాలు!

- కాంగ్రెస్ హామీలపై 420 అడుగుల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ నిరసన.

- విప్ ఆది శ్రీనివాస్ బాండ్ పేపర్ హామీలు విస్మరించారని ఆరోపణ.

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ.

వేములవాడ, సెప్టెంబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను హామీల పేరుతో మోసం చేసిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి తెలంగాణ చౌక్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ హామీలను వివరిస్తూ ప్రజలకు 'బాకీ కార్డులు' అందజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు,ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వెయ్యి రోజులు గడిచినా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సాక్షిగా బాండ్ పేపర్‌పై ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, రైతులకు ఎకరాకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా, అర్హులకు రూ.4 వేల పెన్షన్ వంటి హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, విద్యాభరోసా, చేయూత పథకాల విషయంలోనూ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు,గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తామన్న హామీ కూడా ఆశించిన స్థాయిలో అమలు కాలేదన్నారు రైతులకు బోనస్, కౌలు రైతులకు సాయం, వ్యవసాయ కూలీ లకు ఆర్థిక సాయం విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాలని కోరారు. లేకుంటే నియోజక వర్గవ్యాప్తంగా ప్రజలను సమీకరించి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని చల్మెడ లక్ష్మీనరసింహారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ అరుణా రాఘవరెడ్డి, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం

- రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట.

- వేములవాడలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి.

వేములవాడ, సెప్టెంబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శమని ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు, వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మండుటెండల్లో సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేశారు, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రైతులు, పేదలు, విద్యార్థులు, వైద్య రంగానికి పెద్దపీట వేశారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో పాటు వలు రిజర్వాయర్లు, కాలువల నిర్మాణానికి మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు.

2006లో మల్యాల వద్ద జరిగిన ఇందిరమ్మ గ్రామసభకు వైఎస్సార్ హాజరై వేములవాడ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. ఎల్ఎండీ నుంచి వరద కాలువ నీటిని మళ్లించి తాగునీటి అవసరాలు తీర్చేందుకు అప్పట్లోనే ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఉచిత వైద్యం కోసం ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి కూడా వైఎస్సార్ హయాంలో నిధులు కేటాయించారని పేర్కొన్నారు. వైఎస్సార్ మరణం కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటని నాయకులు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభిస్తూ సాగునీటి రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాళేశ్వరం--సూరమ్మ ప్రాజెక్టు భూసేకరణకు రూ.80 కోట్లు కేటాయించి పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ తూము మధు,ఎలా శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ఏకాగ్రత, నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

- అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 02.

విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర శ్రమతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ క్రీడల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని అఖిల రాజ్ ఫౌండేషన్ తరపున విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి ఓటమిని రేపటి విజయానికి నాందిగా భావించి పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణకు చెందిన మాలావత్ పూర్ణ, ఆనంద్ చిన్న వయసులోనే ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించారని, వారి విజయాలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంపై ఉందన్నారు. చదువు, క్రీడలను సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, ఉపాధ్యాయులు నాగరాజు, నవీన్‌కుమార్, నర్సింహులు గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, పావని, మమత, రవి, అనీఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ భద్రతపై అప్రమత్తతే రక్షణ

- విద్యార్థులే కీలక భాగస్వాములు - ఎస్పీ మహేష్‌బి. గితే.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 02 (ప్రజా కలం ప్రతినిధి) :

సైబర్ నేరాల నివారణలో ముందస్తు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని జిల్లా ఎస్పీ మహేష్‌బి. గితే అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా సైబర్ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లో పెరుగుతున్నాయని తెలిపారు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీడ్రాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్, వీడియో కాల్స్, సందేశాలు, లింకులను నమ్మొద్దన్నారు. ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ, ఆధార్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు వల వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమతోపాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ మోసానికి గురైన వెంటనే భయపడకుండా 1930కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

వినాయకుడి బోధనలతో భద్రతా పాఠాలు.

వినాయక చవితి సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూపొందించిన 'వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు' పోస్టర్‌ను ఎస్పీ విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోస్టర్‌లో వినూత్నంగా వివరించారు.

జిల్లా సైబర్ సెల్ బృందం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లోన్ యాప్‌లు, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్, క్రెడిట్ కార్డు, మ్యాట్రిమోని, లాటరీ--గిఫ్ట్, మల్టీలెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా తదితర మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించింది. సైబర్ భద్రతలో 'ప్రివెన్షన్ ఈస్ ద బెటర్ దెన్ క్యూర్' అన్న సూత్రాన్ని పాటిస్తామని విద్యార్థులు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్ఐ జునైద్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, సైబర్ సెల్ సిబ్బంది గంగిరెడ్డి, రాజు, శ్రీకాంత్, విజయ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన అభివృద్ధి ధ్యేయంగా కృషి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296వ డివిజన్ దుండిగల్ పరిధిలోని ఖఎ= వ్యాలీ (ఖఎ= ఝుశ్రీశ్రీవఎ)లో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జవీజ) నిధుల ద్వారా రూ.28 లక్షలు మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందే విధంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియాబేగం, డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి, మహేందర్ యాదవ్, కావలి శశికుమార్, పద్మారావు, ఆలేటి శ్రీనివాస్, మల్లంపేట్ ప్రకాష్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

మహాదేవపురంలో మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని 277వ డివిజన్ మహాదేవపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరం నిర్వహణను పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట శివారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు షఫీ, అష్టల్, అజామ్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియాబేగం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ప్రవాస భారతీయుడు

బీబీనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా కలం)

బీబీనగర్ మండలం,అన్నం పట్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,అంగన్వాడీ పిల్లలకు ప్రవాస భారతీయులు, అమెరికాలో స్థిరపడిన సాకేలి స్రవంతి,నితిన్ కుమార్ దంపతులు బూట్లు ఇతర సామాగ్రిని పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు స్రవంతి మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల కోసం,పాఠశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని కె.సత్యనారాయణ రావు, కె.వెంకటేశ్వరరావులు ప్రత్యేక చొరవ తీసుకొని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రాజు, ఉపసర్పంచ్ నవనీత,ఎఎపిసి చైర్మన్ ప్రజావాణీ, ఉపాధ్యాయులు సత్తయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలో పెద్ద నిర్వహించిన ధర్నాతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గర్జించిన బీఆర్ఎస్ శ్రేణులు..!

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ సర్కార్ ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు:బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసనలో భాగంగా కుత్బుల్లాపూర్ లో మొదటి రోజు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ చౌరస్తా లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మీడియా ముఖంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనపై బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి తమ నిరసనను తెలిపి ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....

మలిదశ తెలంగాణ ఉద్యమంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏవిధంగా పాల్గొన్నారో, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగాపాలనపై మరో మారు కదం తొక్కిన గులాబీ దండును చూస్తుంటే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే రేవంత్ సర్కార్ కెసిఆర్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రజలను దారిమళ్లిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది. ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజలకు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది.

అబద్ధుల పునాదులపై ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ఇస్తానన్న హామీలు 1000 రోజులైనా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తా ఉన్నారు. రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ సర్కార్ ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. విద్యార్థిని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తా అన్నడు. విద్యాభరోసా కార్డు అన్నడు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తాం, జాబ్ క్యాలెండర్ అన్నడు.

కల్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తా అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు నీ ముఖం ఎక్కడ పెట్టుకుంటవ్ రేవంత్ రెడ్డి. నీ ముఖాన్ని , మీ కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నడు నమ్మలేదు, అందుకే ఢిల్లీ నుంచి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలను పిలిపించుకొని దొంగ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారు. రేవంత్ రెడ్డి తన అనుయాయులతో స్క్వేర్ ఫీట్ కు వంద రూపాయలను వసూలు చేసే విషయాన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారు.

నువ్వు నందో, వందో, వందికొక్కొ అసెంబ్లీలో తెలుస్తామన్నారు.కేసీఆర్ ని రాజీనామా చేయాలని ప్రజలను కోరాలని కాంగ్రెస్ నాయకులను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయమంటున్నవ్ కదా రేవంత్ రెడ్డి, మీ కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్లితే బట్టలిప్పి కొట్టడం ఖాయమన్నారు.

నువ్వు వెయ్యి రోజుల్లో ప్రజలకు ఏమి చేశావో చెప్పు... మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు క్షమించారు.

ఖబద్దార్ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదన్నారు.

ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బండి శ్రీరాములు

మేడిపల్లి సెప్టెంబర్ 2(ప్రజాకలం న్యూస్)

టిజీఎస్ ఆర్టీసి ఉప్పల్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ 10వ డివిజన్ అధ్యక్షుడు బండి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న బండి శ్రీరాములును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాఘవులు,జీహెచ్ జడ్ అసిస్టెంట్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజినల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ భాను, హైద్రాబాద్ రీజినల్ సెక్రటరీ పాపయ్య గౌడ్, ఉప్పల్ డిపో అధ్యక్షుడు కాంతారావు, ఉపాధ్యక్షులు సత్తయ్య గౌడ్, డిపో సెక్రటరీ ఎంఎస్. నారాయణ, జాయింట్ సెక్రెటరీ సైదులు తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చింది దరిద్రం తెచ్చింది

కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీమంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి

420 హామీలిచ్చి జనాన్ని కాంగ్రెస్ నిలువునా ముంచింది....

మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ...

మేడిపల్లి సెప్టెంబర్ 2(ప్రజాకలం న్యూస్)

ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జనాన్ని నిలువునా ముంచిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ కార్పోరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం పెద్ద ఎత్తున ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే రాష్ట్రంలో దరిద్రం వచ్చిందని మహిళలకు 2500 పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేసిందని,ఫీజు రియంబర్స్మెంట్, కరెంటు కోతలు, సకాలంలో అందని రైతుబంధు వంటి అనేక హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటర్ లిస్టు మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ

ఎండపల్లి, సెప్టెంబర్ 02 : (ప్రజా కలం ప్రతినిధి) మండలం లోని గుల్లకోట గ్రామపంచాయతీ కార్యా లయం లో బుధవారం రోజున ఓటర్ లిస్టు మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ ఓటర్ లిస్ట్ మార్పులు చేర్పులు ఎస్ఐఆర్ పై ప్రత్యేక గ్రామసభ మండల ఆర్ ఐ అన్వేష్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల రెవెన్యూ ఆర్ ఐ అన్వేష్, రెవెన్యూ సిబ్బంది, జిపిఓ బిఎల్ఓ లు పొడేటి సువర్ణ, బోసారపు భూలక్ష్మి, కొప్పుల పుష్పల, అందరూ కలిసి గ్రామంలోని మూడు భూతులలో ఉన్న 97,98,99 బూతుల లో ఓటర్ లిస్టులో ఉన్న ఓటర్లు మార్పులు చేర్పుల కోసం ఇచ్చిన నోటీసులను తీసుకొని వచ్చిన ఓటర్లు అందరూ భారీ సంఖ్య

లో గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసులు తో వచ్చిన వారందరికీ బిఎల్ఓ లు దగ్గరుండి ఓటర్ల మార్పులు చేర్పుల సమస్యను పూర్తిచేసి ఫోటోలు దించుకొని క్లియర్ చేశారు.

ఉరేసుకుని యువకుడు మృతి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఉరేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లాకు

చెందిన కానా సబత్, (24) రాపిడో, జొమాటో డెలివరీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నివాసం భగత్ సింగ్ నగర్, సూరారం వ్యక్తి మృతిపై సూరారం పోలీస్ స్టేషన్‌లో అతని తమ్ముడు సబత్ చిన్మయ, ప్రైవేట్ ఉద్యోగి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఫిర్యాదు ప్రకారం, కానా సబత్ గదిలో ఒంటరిగా ఉన్నాడు. బుధవారం ఉదయం అతని సోదరుడు చిన్మయ కంపెనీ నుంచి తిరిగి గదికి వచ్చి చూడగా, కానా సబత్ నైలాన్ తాడుతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు.

గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కారణంగా మనస్తాపానికి గురై ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చని ప్రాథమికంగా సమాచారం.

ఈఫిర్యాదు ఆధారంగా సూరారం పోలీస్ స్టేషన్‌లో దీమీూ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని తదుపరి వైద్యపరమైన పరీక్షల నిమిత్తం తరలించి, సంఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి మృతి

భుదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 2 (ప్రజా కలం)

ప్రజల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోట కోట మల్లారెడ్డి బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఈ అకాల మరణంతో పోచంపల్లి మండల ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు దిగ్భ్రాంతి చెందారు. యాదాద్రి భువనగిరి జిల్లా భుదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల స్వస్థలనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత

కోట మల్లారెడ్డి వనస్థలిపురంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నివసిస్తు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల యోగక్షేమాలలో పాలుపంచుకునేవారు. ఈయన గ్రామంలో శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు ప్రతి ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారు. ఈయన సతీమణి కోట పుష్పలత పోచంపల్లి మండల జడ్పిటిసిగా పనిచేశారు. పోచంపల్లి మండల అభివృద్ధి కోసం ప్రతినిత్యం తోడ్పడుతూ ఉండేవారు అని బిఆర్ఎస్ శ్రేణులు అంటున్నారు. ఈయన గతంలో సింగిల్ విండో చైర్మన్,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రతి సంవత్సరం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కనుముక్కల గ్రామ ప్రజలకు పండుగ వాతావరణం లో జాతర జరుపుకునే వారు . ఈయన చేసిన సేవలు మరువలేవని. గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు స్మరించుకుని నివాళులు అర్పించారు. ఈయన మరణం వార్త విన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, పోచంపల్లి మండల మాజీ ఎంపిపి మాడుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై మృతదేహం సందర్చించి కన్నీటి పర్యంతం అయ్యారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 2 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55 వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మేడి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు,జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు,ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజాసేవకు అంకితం కావాలని కార్యకర్తలకు సూచించారు. పేదలు,బలహీన వర్గాలు, అవసరంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలనికోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మచ్చ కిరణ్ గౌడ్,వల్లెవు మహేష్,జూవల్లి గణేష్,సాయి,గణేష్,మండల నాయకులు నారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 2 ప్రజాకలం:గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 40 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ,10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే 10 లక్షలతో నిర్మించనున్న మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు,మహిళ సంఘాల సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.

పాలెం హైస్కూల్‌లో వాటర్ ట్యాంక్ క్లీనింగ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02:

మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని తాగునీటి ట్యాంకును బుధవారం గ్రామ పారిశుధ్య కార్మికులు పరిశుభ్రం చేశారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంకును శుభ్రం చేయించాలని పాఠశాల సిబ్బంది కోరారు. దీనిపై గ్రామ సర్పంచ్ రాధా రవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించారు. వెంటనే పారిశుధ్య కార్మికులను పాఠశాలకు పంపి ట్యాంకును శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ట్యాంకును శుభ్రం చేయించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, కార్మికులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

ముంబైలో వలస కార్మికుల కార్యాలయం ప్రారంభోత్సవం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02:

మంగళవారం ముంబైలోని పశ్చిమ విలేపార్లే స్టేషన్ వద్ద మజ్దూర్ మజ్దూర్ భాయి భాయి మజ్దూర్ సంఘటన (యూనియన్) కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముంబై చరిత్రలో తొలిసారిగా కార్మికుల

చేత, కార్మికుల కోసం తమదంటు సొంత ఆఫీస్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి ప్రత్యేకంగా ఉద్యమ నేత అడ్వకేట్ బట్టు శ్రీధర్ గంగపుత్ర, రాజు మహరాజ్ హాజరైయ్యారు. ఈ మేరకు స్థానిక శివసేన శాఖ ప్రముఖులు సంజయ్ జాదవ్, కుమారి పూజ చౌవల్ గార్ల శుభ హస్తములచే రెడ్ రిబ్బన్ కట్ చేసి కార్యాలయ ప్రవేశం ఆరంభించారు. హాజరైన మజ్దూర్లకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మిక వర్గం కోసం తమ సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని హామీఇచ్చారు. యూనియన్ అధ్యక్షులు రమేష్ చౌవల్ మాట్లాడుతూ ఇక భారీ ఎత్తున మెంబర్‌షిప్ డ్రైవ్, ప్రతి మజ్దూర్ కు ఐడి కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇందులో ఎంటిబిఎఫ్ నేత మేడి సాగర్, యూనియన్ నాయకులు నార్పక లక్ష్మణ్, కాశీం భాయి, బండు రనావత్, అంజి గోపనపల్లి, శ్రీనివాస్ యాదవ్, కె.భాస్కర్, బోర్లకుంట లక్ష్మణ్, బీరప్ప దనఘర్ పాల్గొన్నారు.

ఈతవనాల పెంపుతో పర్యావరణ పరిరక్షణ

గీత కార్మికుల జీవనోపాధికి ఊతం.. ఈతవనాల సంరక్షణకు పిలుపు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02:

పర్యావరణ పరిరక్షణకు ఈతవనాలు దోహదపడటంతోపాటు.. వాటిపై ఆధారపడే గీత కార్మిక కుటుంబాలకు జీవనోపాధిని అందిస్తూన్నాయని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్--2 అధ్యక్షుడు జి. సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు. ఈత చెట్లను విస్తారంగా పెంచి సంరక్షించడంతో పచ్చదనాన్ని పెంచడమే కాకుండా గీత కార్మికుల సంప్రదాయ వృత్తికి అండగా నిలవచ్చని పేర్కొన్నారు. బుధవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్--2, ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు జి. సత్యనారాయణ గౌడ్ నేతృత్వంలో ఈతవన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈత మొక్కలు నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈత చెట్ల పెంపకం, సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్, ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో స్వప్న, ఎస్సైలు మల్లేష్, గంగాధర్, మమతతోపాటు ఎక్సైజ్ సిబ్బంది హాజరయ్యారు. ఈతవనాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈత చెట్లు గీత కార్మికుల జీవనాధారంగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచేందుకు మరిన్ని మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాటిన మొక్కలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా అవి ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఈతవనాలను కాపాడటంతోపాటు కొత్త వనాలను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈత చెట్లు పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని, మరోవైపు కల్లు గీత ద్వారా గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని వివరించారు. అందువల్ల ఈతవనాల సంరక్షణను పర్యావరణ పరిరక్షణతోపాటు గీత కార్మికుల జీవనోపాధికి సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈతవనాల పెంపకం, సంరక్షణకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్--2 డైరెక్టర్లు శ్రీహరి గౌడ్, బాలా గౌడ్, గంగాధర్ గౌడ్, దుర్గా గౌడ్‌తోపాటు సంఘం సభ్యులు, గీత కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అసోసియేషన్ కార్యవర్గం

సీపీకి పువ్వుల మొక్కతో హరిత స్వాగతం పలికిన పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02:

ఇటీవల నిర్వహించిన నిజామాబాదు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎర్రపాటి శ్రీను బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీయస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ నూతనంగా ఎన్నికైన పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రపాటి శ్రీను మరియు కార్యవర్గం సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ అసోసియేషన్ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి , వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పోలీస్ కమీషనర్ తెలిపారు. పోలీస్ సిబ్బందిలో ఐక్యత , సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ , విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసేలా ప్రోత్సహించాలని అన్నారు.

పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు సిబ్బందికి మరియు పోలీస్ శాఖకు మధ్య సమన్వయ వారధిగా పనిచేయాలని , పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచే విధంగా క్రమశిక్షణతో వ్యవహరించాలని పోలీస్ కమీషనర్ గారు సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎర్రపాటి శ్రీను పోలీస్ కమీషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ , పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

నిజామాబాదు జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం:

1) అధ్యక్షుడు : ఎర్ర పతి శ్రీను, పోలీస్ కానిస్టేబుల్ :1818 ఆర్మూర్.

2) ఉపాధ్యక్షుడు: ఎం. వినోద్, ఆర్.ఐ, ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ నిజామాబాద్.

3) ఉపాధ్యక్షుడు: జి. అనిల్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాక్లూర్.

4) జనరల్ సెక్రటరీ: ఎండి.యాసర్ అరాఫత్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్మూర్.

5) జాయింట్ సెక్రటరీ: బి.గోపాల్ సింగ్, ఏ. ఆర్ కానిస్టేబుల్ :2179, నిజామాబాద్.

6) ఆర్గనైజింగ్ సెక్రటరీ: బొల్లారం మధు, ఏ. ఆర్ కానిస్టేబుల్:2366 నిజామాబాద్.

7) ట్రెజరర్: డి. బాలకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్ :2050, టౌన్ -5 పోలీస్ స్టేషన్ నిజామాబాద్.

8) యూనిట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు : బి భాస్కర్, పోలీస్ కానిస్టేబుల్:1920, ఎడపల్లి పోలీస్ స్టేషన్.

9) యూనిట్ కో-ఆప్షన్ మెంబర్లు : కే.పద్మ, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ ,మాక్లూర్ పోలీస్ స్టేషన్.

10) యూనిట్ కో ఆప్షన్ మెంబర్లు: జే.అనిల్ కుమార్, సి.సి.ఎస్ కానిస్టేబుల్;1975, నిజామాబాద్.

11) యూనిట్ కో ఆప్షన్ మెంబర్లు: టి శ్రీజ మహిళా పోలీస్ కానిస్టేబుల్:2702, భీంగల్ పోలీస్ స్టేషన్.

12) యూనిట్ కో ఆప్షన్ మెంబర్లు (ఏ.ఆర్): ఐ శ్రీనివాస్, ఏ.ఆర్ కానిస్టేబుల్:268 నిజామాబాద్.

13) యూనిట్ కో ఆప్షన్ మెంబర్లు (ఏ.ఆర్): ఎల్. రవి, ఏ.ఆర్ కానిస్టేబుల్ :2224 నిజామాబాద్.

14) కో-ఆపరేటివ్ మెంబర్ : ఎం. శారద మహిళా పోలీస్ కానిస్టేబుల్:1977, టౌన్ -5, పోలీస్ స్టేషన్ నిజామాబాద్.

15) కో-ఆపరేటివ్ మెంబర్ : ఎం. రాజశేఖర్, పోలీస్ కానిస్టేబుల్:246, భీంగల్ పోలీస్ స్టేషన్.

ఈ సందర్భంగా ఏ.ఆర్,ఏ.సి.పి రాములు , ఆఫీస్ సూపర్డెంట్ శంకర్ ,పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ముంబైకర్లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలి

- బట్టు శ్రీధర్ గంగపుత్ర

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02 :

తెలంగాణ ఉద్యమ నేత, సత్యశోధక్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రిసోర్స్ పర్సన్ బట్టు శ్రీధర్ గంగపుత్ర, రాజు మహారాజ్‌లతో కల్సి ముంబైలోని తెలంగాణ వలస కార్మికులు (ఎస్సీ ఎస్టీ ఓ/బీసీ)లను కలిశారు. ఈ

సందర్భంగా బుధవారం ధోబీఘాట్లోని సంత్ గాడ్గేబాబా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గాడ్గేబాబా సాక్షిగా శ్రీధర్ మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా ముంబైలో నివసిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఎంటిజెఏసి కీలక పాత్ర పోషించి నందుకు సెల్యూట్ తెల్పారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కె.కె కమిటి వేసిన దానిని గుర్తు చేస్తూ, వారు ప్రతిపాదించిన సౌకర్యాలు ముంబై ఉద్యమకారులకు చెందేటట్లు, ప్రభుత్వానికి తమకు మధ్య సమన్వయకర్తగా తమ వంతు కృషి చేస్తానని అన్నారు. మరోవైపు ముంబైకర్లు 2రాష్ట్రాల మధ్య నాన్ లోకల్ గా మిగిలిపోతున్న పరిస్థితి బాధాకరమన్నారు. ఐతే 2రాష్ట్రాల సర్కార్లు ముంబైకర్లను "తెలంగాణ స్థానికులు" గా గుర్తించాలి. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వారికి తగిన భాగస్వామ్యం, అవకాశాలు కల్పించాలి. ముంబై ఓ/బీసీ ఎస్సీ ఎస్టీల సమస్యల నివారణకు "వలస బహుజన కార్మికుల సంక్షేమ బోర్డు" ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగు రజక సంఘం, ఎంటిజెఏసి నాయకులు కల్లూరి సురేష్ రజక, తడ్పపల్లి నరేష్ రజక, శివగారి సిద్దిరాములు, సంగోల్ల రాజు, సట్ట భూమేష్, న్యవనంది రాజేష్ కాశీం భాయి, రమేష్ చౌవల్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు.. 1,000 అబద్ధాల 'దగాపాలన

- 420 హామీలు ఎగ్గొట్టిన 'చార్ సౌ బీస్' కాంగ్రెస్ ప్రభుత్వం

- బాల్కొండలో 420 అడుగుల భారీ ప్లెక్సీతో నిరసన ర్యాలీ, మానవహారం,ధర్నా

- వంద రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలపై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇప్పుడు ఐదేళ్లంటూ మాటమార్చాడు

- ఓక్కోరైతు కుటుంబానికి రూ. 6 లక్షలకు పైగా బాకీ పడ్డ రేవంత్ సర్కార్

- తులం బంగారం పేరుతో బాల్కొండ నియోజకవర్గం లో కళ్యాణ లక్ష్మి లో 5 వేల మంది ఆడబిడ్డలకు బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలపై రూ. 5 నుంచి 6 లక్షల అప్పుల భారం మోపారు

- ఉద్యోగులకు 6 డీఏలు, పీఆర్సీ ఎగ్గొట్టి అప్పుల సాకులతో నెట్టుకొస్తున్నారు

- రైతులు, మహిళలు, యువతకు ప్రభుత్వం పడ్డ బకాయిల లెక్కలతో నియోజకవర్గంలో ఇంటింటికి సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో 'కాంగ్రెస్ బాకీ కార్డు'ల పంపిణీ

- వేల్పూర్, మోర్తాడ్, భీమ్‌గల్‌లో రైతు, మహిళా, యువజన సదస్సులు

- హామీలు అమలయ్యే వరకు ప్రజాక్షేత్రంలో రాజీలేని పోరాటం

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 02: ఎన్నికల సమయంలో ప్రజలకు 6 గ్యారెంటీలు, వివిధ డిక్లరేషన్ల పేరుతో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 1,000 రోజుల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను నిలువునా వంచించిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని, ఇది ముమ్మాటికీ 1,000 అబద్ధాల "దగాపాలన" అని ఆయన అభివర్ణించారు.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో భాగంగా బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ,420 హామీల వైఫల్యాలను సూచిస్తూ రూపొందించిన 420 అడుగుల భారీ ప్లెక్సీతో మానవహారం, ధర్నా చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాలకు పడ్డ బకాయిలను లెక్కలతో సహా ఆధారాలతో ప్రజల ముందుంచారు.

ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారెంటీ కార్డులపై తొలి సంతకం చేసి, మొదటి నెలలో లేదా 100 రోజుల్లోనే అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే ప్రచార సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ్యారెంటీ కార్డులను ప్రజల ఇళ్లకు స్వయంగా పంపిణీ చేస్తూ, ఈ కార్డులను భద్రంగా దాచుకుంటే అధికారం రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలను వేదికపై ఎల్ఈడీ స్క్రీన్‌లలో ప్రదర్శించి కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్యే బట్టబయలు చేశారు.

1,000 రోజులు గడిచినా హామీలు అమలు కాకపోగా, నేడు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియా ముఖంగా "మేము 100 రోజుల్లో అమలు చేస్తామని ఎక్కడా చెప్పలేదు, ఐదేళ్లలో చేస్తామన్నాం" అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ మాట మార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు.

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. గడిచిన 33 నెలల కాలానికి నెలకు రూ. 2,500 చొప్పున లెక్కిస్తే, ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 82,500 బాకీ పడింది.

500 లకు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం అని హామీ ఇచ్చి స్థానిక ఎన్నికల సమయంలో నామమాత్రంగా కొందరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 1,000 నుండి రూ. 1,200 వరకు పెట్టి ప్రజలు సిలిండర్లు కొంటున్నారు. నెలకు రూ. 500 రాయితీ చొప్పున 33 నెలలకు ప్రతి కుటుంబానికి రూ. 16,500 బకాయి పడ్డారు.

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు కేసీఆర్ ఇచ్చిన రూ. 2,000 పింఛన్‌ను రూ. 4,000కు, దివ్యాంగులకు రూ. 4,000 ఉన్న పింఛన్‌ను రూ. 6,000కు పెంచుతామన్న హామీ అటకెక్కింది. పెంచాల్సిన రూ. 2,000 చొప్పున 33 నెలలకు ప్రతి పింఛన్‌దారుడికి రూ. 66,000 ప్రభుత్వం బాకీ ఉంది.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సహాయంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఆడబిడ్డలను వంచించారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బాకీ పడ్డారు.

స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ఉచితంగా ఇస్తామని ప్రకటించి చేతులెత్తేశారు. కేసీఆర్ హయాంలో నయాపైసా ఖర్చు లేకుండా బాల్కొండలోనే 300 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి తాళాలు అందజేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామానికి అరకొరగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణ బిల్లుల్లో రూ. 3.60 లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా రూ. 1.40 లక్షలు ఎగ్గొట్టడంతో ఒక్కో పేద కుటుంబంపై రూ. 5 లక్షల నుండి రూ. 6 లక్షల వరకు అప్పుల భారం పడింది. గత కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, సకాలంలో రైతుబంధు, పూర్తి ధాన్యం కొనుగోళ్లు, సమృద్ధిగా యూరియా అందించి వ్యవసాయాన్ని పండుగ చేస్తే, రైతులందరినీ వంచించి రాజకీయ ప్రయోజనం పొందడానికే కాంగ్రెస్ రుణమాఫీ నాటకమాడిందని విమర్శించారు.

ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకోమని చెప్పి, నేడు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయకుండా వదిలేశారు.

ఎకరాకు ఏడాదికి రూ. 15,000 ఇస్తామని చెప్పి, సీజన్ల వారీగా కోతలు విధించారు. 4 ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా బకాయి రూ. 1,02,000లకు చేరింది. ప్రతి గింజకూ రూ. 500 బోనస్ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ రేటుకు కొనే కొన్ని సన్న రకాలకే బోనస్ అని మెలికపెట్టి ఎగ్గొట్టారు. ఎకరాకు 25 క్వింటాళ్ల చొప్పున ఆరు పంటలకు కలిపి ఎకరాకు రూ. 75,000 బకాయి పడ్డారు. 4 ఎకరాల రైతుకు బోనస్ బకాయే రూ. 3,00,000 అయ్యింది.

రుణమాఫీ రూ. 2 లక్షలు, రైతు భరోసా రూ. 1,02,000, ధాన్యం బోనస్ రూ. 3,00,000 కలిపి ఒక్కో సాధారణ రైతు కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రూ. 6,02,000 బాకీ పడి తీవ్ర అన్యాయం చేసింది. కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, ఉపాధి హామీ కూలీలకు ఏటా రూ. 12,000 ఇస్తామని చెప్పి రెండేళ్లుగా నయాపైసా ఇవ్వలేదు. విద్యార్థులకు 'యువ వికాసం' కింద రూ. 5 లక్షల బ్యాంక్ గ్యారెంటీ కార్డు, చదువుకునే యువతులకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీల హామీలను గాలికొదిలేశారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4,000 చొప్పున 33 నెలలకు ప్రతి నిరుద్యోగికి రూ. 1,32,000 నిరుద్యోగ భృతి బకాయి పడ్డారు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, మూడేళ్లలో కేవలం 12,000 ఉద్యోగాలకే నోటిఫికేషన్లు ఇచ్చి, కేసీఆర్ హయాంలో పూర్తయిన 70 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పీఆర్సీ ఇవ్వకుండా, 6 డీఏలను పెండింగ్‌లో పెట్టి, హక్కుల కోసం ప్రశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి, వేసవిలో వాడకం పెరగగానే యూనిట్ రేట్లు పెంచి 60 శాతం కుటుంబాలపై అదనపు భారం మోపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి, పల్లెవెలుగు బస్సులు తగ్గించి, పురుషులపై చార్జీల మోత మోపి, స్పెషల్ బస్సుల పేరిట నిలువుదోపిడీ చేస్తున్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్, 42 శాతం రిజర్వేషన్లు, సివిల్ కాంట్రాక్టుల్లో వాటా హామీలు అటకెక్కాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వలేదు, దళితబంధు రద్దు చేసి ప్రత్యామ్నాయం చూపలేదు. మైనార్టీ డిక్లరేషన్ బడ్జెట్, ఆటో డ్రైవర్లకు రూ. 12,000 ఆర్థిక సాయం వంటి హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి.

గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులతో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్, సబ్‌స్టేషన్లు, చెక్‌డ్యాంలు వంటి శాశ్వత ప్రజా సంపదను సృష్టించిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత ప్రభుత్వ అప్పుల వివరాలు పూర్తిగా తెలిసే ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చారని, "గత ప్రభుత్వం మౌలిక వసతులు పూర్తి చేసింది కాబట్టి కొత్త ప్రభుత్వానికి ప్రాజెక్టుల ఖర్చులు ఉండవు, సంక్షేమం సులభంగా అమలు చేయవచ్చు" అని గతంలో భట్టి విక్రమార్క స్వయంగా మీడియా ఇంటర్వ్యూలో ఒప్పుకున్న వీడియోను ప్రదర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అప్పుల సాకు చూపి తప్పించుకోవడం అవకాశవాదమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల తరపున బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించి ఇచ్చిన హామీలు అమలు చేసేలా నియోజకవర్గంలో తదుపరి కార్యాచరణను ప్రకటించారు. మూడవతేది వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద రైతుల సమస్యలపై భారీ 'రైతు సదస్సు' ఏర్పాటు చేశామన్నారు నాలుగవ తేదీ మోర్తాడ్‌లో మహిళా సమస్యలు, పింఛన్లు, మహాలక్ష్మి బకాయిలపై వంటా-వార్పుతో 'మహిళా సదస్సు ఏర్పాటు చేశామని ఐదవ తేదీ భీమ్‌గల్‌లో విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై 'విద్యార్థి-యువజన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సెప్టెంబర్ 6, 7, 8 తేదీలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బూత్ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డ బకాయిల లెక్కలతో కూడిన 'కాంగ్రెస్ బాకీ కార్డు'లను పంపిణీ చేసి ప్రజలను చైతన్యపరచడం జరుగుతుంది అని ఎండ, వాన, పోలీసుల నిర్బంధాలను లెక్కచేయకుండా కేసీఆర్ సైనికులుగా ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ మెడలు వంచుతామని, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.